యాడ్స్ తక్కువ ధరకే
రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు విస్తరించిన 'రాయల్ జర్నలిజం' దిన పత్రిక నందు శుభాకాంక్షలు, వ్యాపార ప్రకటనలు, క్లాసిఫైడ్స్, లీగల్ ప్రకటనలు వంటి ఏ ఇతర ప్రకటనలైనా అతి తక్కువ ధరలకే ప్రచరించ బడును
( ప్రకటన ఇచ్చిన వారికి ఆ రోజు దిన పత్రిక లు రెండు ఉచితముగా అందించబడును )
పూర్తి వివరములకు: 6281086394 ను
సంప్రదించగలరు ఎడిటర్ : చల్లా శ్రీకాంత్


# రాయల్ జర్నలిజం

ద్విభాషా దినపత్రిక

ROYAL JOURNALISM

RNI : APBIL/2023/86665

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 200 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | శుక్రవారం 16 ఆగష్టు 2024 | పేజీలు : 8 | వెల :రూ 2-00

GUNTUR | VOL-01 | ISSUE - 200 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 16 FRIDAY AUGUST 2024 | PAGES : 8 | Rs :2-00


## ఇందిరాగాంధీ స్టేడియంలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన సీఎం చంద్రబాబు



విజయవాడ: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన వేడుకల్లో మువ్వన్నెల జెండాను ఎగురవేశారు.అనంతరం పోలీసుల నుంచి సీఎం గౌరవ వందనం స్వీకరించారు. మరోవైపు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కాకినాడలో, మంత్రి లోకేశ్ గుంటూరులో నిర్వహిస్తున్న వేడుకల్లో పాల్గొన్నారు.

**గత ఐదేళ్లలో దెబ్బతిన్న ఏపీ బ్రాండ్‌ను తిరిగి తెస్తాం: సీఎం చంద్రబాబు**

విజయవాడ: గత ఐదేళ్లలో దెబ్బతిన్న ఆంధ్రప్రదేశ్ బ్రాండ్‌ను తిరిగి పొందేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విజయవాడలోని ఇందిరాగాంధీ స్టేడియంలో జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం ఆయన మాట్లాడారు."గత ఐదేళ్లుగా ప్రజలు కోల్పోయిన స్వేచ్ఛను అందించేందుకు కట్టుబడి ఉంటాం. ప్రజలకు ఉపయోగపడే విధానాలు రూపొందిస్తున్నాం. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పాలనకు శ్రీకారం చుట్టాం. 100 రోజుల ప్రణాళిక టార్గెట్‌గా అన్ని శాఖల్లో సమీక్షలు చేస్తున్నాం. గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన శాఖల్ని పునరుద్ధరిస్తున్నాం.1857 కంటే ముందే బ్రిటిష్ దుర్మార్గపు పాలనపై తెలుగు నేల తిరుగుబాటు చేసిందని చరిత్రకారులు చెబుతున్నారు.. ఇది చైతన్యం కలిగిన ప్రాంతం. విభజనతో ఏర్పడిన నవ్యాంధ్రకు రాజధాని కూడా లేని పరిస్థితిలో నాడు పాలన ప్రారంభించాం. అటువంటి పరిస్థితి నుంచి ప్రభుత్వాన్ని పట్టాలెక్కించాం. మాకున్న అనుభవం, ప్రజల సహకారంతో (మిగతా 3వ పేజీలో)

## ప్రపంచానికే అన్నం పెట్టేస్థాయికి భారత్ ఎదగాలి



దిల్లీ: దేశవ్యాప్తంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఎర్రకోటపై జాతీయ జెండాను ఆవిష్కరించారు. వరుసగా 11వసారి ఆయన ప్రధానిగా జెండా ఎగురవేశారు.వేడుకలకు సుమారు 6 వేల మంది అతిథులు హాజరయ్యారు. అంతకు ముందు ప్రధాని మోదీ రాజ్‌ఘాట్ వద్ద మహాత్మా గాంధీకి నివాళులర్పించారు.

**దేశాన్ని ప్రపంచ నైపుణ్యాల రాజధానిగా మార్చాలి..**

ఎర్రకోటపై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం ప్రధాని మోదీ దేశ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. దేశం కోసం పోరాడిన మహనీయులను స్మరించుకుందామని ప్రధాని పిలుపునిచ్చారు. ''శతాబ్దాల తరబడి దేశం బానిసత్వంలో మగ్గింది.దేశం కోసం జీవితాలనే పణంగా పెట్టిన మహనీయులు ఎందరో ఉన్నారు. ప్రాణాలర్పించిన మహనీయులకు దేశం రుణపడి ఉంది. స్వాతంత్ర్యం కోసం ఆనాడు 40 కోట్ల మంది ప్రజలు పోరాడారు. భారతదేశ ప్రస్థానం ప్రపంచానికే స్ఫూర్తిదాయకం. భారత్‌ను ప్రపంచ నైపుణ్యాల రాజధానిగా మార్చాలి. తయారీ రంగంలో గ్లోబల్ హబ్‌గా చేయాలి. 2047 నాటికి వికసిత్ భారత్ మనందరి లక్ష్యం. మనం అనుకుంటే అప్పటికి అభివృద్ధి చెందిన దేశంగా మారుతుంది. 'వికసిత్ భారత్ 2047' నినాదం.. 140 కోట్ల మంది కలల తీర్మానం. ప్రపంచానికే అన్నం పెట్టేస్థాయికి భారత్ ఎదగాలి. దేశాభివృద్ధికి పాలనా సంస్కరణలు అవసరం. న్యాయవ్యవస్థలో సంస్కరణలు తీసుకురావాలి. అంతరిక్షంలో భారత్ స్పేస్ స్టేషన్ త్వరలో సాకారం కావాలి. దళితులు, పీడితులు, ఆదివాసీలు గౌరవంగా బతకాలి. వోకల్ ఫర్ లోకల్ అనేది ప్రభుత్వ వ్యూహం. ఈ నినాదం ఆర్థిక వ్యవస్థలో మార్పు తెచ్చింది. సర్జికల్ స్ట్రైక్స్‌ను దేశ ప్రజలు సగర్వంగా స్మరించుకుంటున్నారు.

# ఉత్సాహంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ప్రభుత్వ శాఖల శకటాలు, స్టాళ్లు:ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు



గుంటూరుః గుంటూరు పోలీసు పరేడ్ గ్రౌండ్స్ లో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా హాజరైన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఆద్యంతం ఉత్సాహభరితంగా సాగాయి. ఈ వేడుకల్లో వివిధ ప్రభుత్వ శాఖలు ప్రదర్శించిన శకటాలు, స్టాల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కూటమి ప్రభుత్వం చేపట్టబోయే వివిధ, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ ఈ ప్రదర్శనలు సాగాయి. రాష్ట్ర ప్రగతిని ప్రతిబింబించే విద్యాశాఖ, వ్యవసాయ, ఉద్యానశాఖ, 108, 104, తల్లిబిడ్డ ఎక్స్ ప్రెస్, ఆరోగ్య శాఖ, ఎన్టీఆర్ గృహనిర్మాణ సంస్థ, మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పోరేషన్, రవాణ శాఖ, మహిళాభివృద్ధి-శిశుసంక్షేమ శాఖ, పంచాయతీ రాజ్-గ్రామీణాభివృద్ధి శాఖ, పారిశుద్ధ్యం, గుంటూరు నగర పాలక సంస్థ, మెప్మా, జల్ జీవన్ మిషన్, విపత్తు స్పందన, సేవల శాఖ, అగ్నిమాపక శకటాలు ప్రతిఒక్కరినీ ఆకట్టుకున్నాయి.

**చిన్నారులను ఆప్యాయంగా ముద్దాడిన మంత్రి లోకేష్**

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో గుంటూరులోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. "పాడుదామా స్వేచ్ఛ గీతిక" అంటూ గీతాలను ఆలపించారు. విజేతలుగా నిలిచిన వారికి మంత్రి నారా లోకేష్ బహుమతులు అందజేశారు. అంతకుముందు తన వద్దకు వచ్చిన చిన్నారులను మంత్రి నారా లోకేష్ ఆప్యాయంగా పలకరించి ముద్దాడారు.

**స్టాల్స్ లో చీరలు, హ్యాండ్ బ్యాగ్, తేనె కొనుగోలు చేసిన లోకేష్**

స్వాంతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లాకు చెందిన వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటుచేసిన 12 స్టాళ్లను మంత్రి నారా లోకేష్ సందర్శించారు. నైపుణ్యాభివృద్ధి శాఖ, చేనేత వస్త్ర ప్రదర్శన, మెప్మా, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, ఏపీ సూక్ష్మ నీటి సాగు పథకం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖలు, విభిన్న ప్రతిభావంతులు, ట్రాన్స్ జెండర్స్, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, ఆయుష్ శాఖ, పశు సంవర్ధక శాఖ, మత్స్య శాఖ, ఉద్యాన శాఖ, వ్యవసాయ శాఖ స్టాల్స్ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా మూడు చీరలు, హ్యాండ్ బ్యాగ్, తేనె, కారం పొడి, సున్ని ఉండలు, జ్యూట్ బ్యాగ్ ను మంత్రి కొనుగోలు చేశారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను వీక్షించేందుకు ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. వారితో ఫోటోలు, సెల్ఫీలు దిగిన మంత్రి నారా లోకేష్.. ప్రజల నుంచి వినతులను స్వీకరించారు.

## గవర్నర్ తేనీటి విందు.. హాజరైన సీఎం చంద్రబాబు, పవన్



విజయవాడ: పంద్రాగస్టు సందర్భంగా విజయవాడలోని రాజ్‌భవన్‌లో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఇచ్చిన తేనీటి విందుకు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, పీసీసీ అధ్యక్షురాలు షర్మిల, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రులను లోకేశ్.. గవర్నర్‌కు పరిచయం చేయగా ఆయన కొద్దిసేపు వారితో ముచ్చటించారు.

## రాష్ట్ర పునర్నిర్మాణం కోసం అడుగులు వేస్తున్నాం



- ప్రజలంతా మెచ్చేలా, భావితరాలకు స్ఫూర్తి పంచేలా కూటమి పాలన సాగుతుంది
- కాకినాడలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని, ప్రసంగించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

కాకినాడ,ఆగస్టు 15 :కాకినాడలో నిర్వహించిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పవన్ కళ్యాణ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి, వందనం సమర్పించారు. జిల్లా పోలీసుల



గౌరవవందనం స్వీకరించారు. అనంతరం పరేడ్ ను తిలకించారు. వివిధ ప్రభుత్వ శాఖల శకట ప్రదర్శన, చిన్నారుల నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు, డాగ్ స్క్వాడ్ విన్యాసాలు ఆసక్తిగా చూశారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించిన పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "78 ఏళ్ల కాలంలో ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొని దేశం తన ప్రయాణాన్ని సాగించింది. విభజన గాయాలు, యుద్ధాలు, క్షామం వంటివి దేశం చూసింది.మొదటి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ వంటి దార్శనికుడు పాలనతో భారతదేశం ప్రయాణాన్ని మొదలుపెడితే తర్వాత దేశాన్ని అంతే సమర్ధంగా (మిగతా 3 వ పేజీలో)

## గుడివాడకు తెదేపా రుణపడి ఉంటుంది



గుడివాడ: పేదలకు కడుపు నిండా అన్నం పెడితే అదే మానసిక సంతోషాన్ని కలిగిస్తుందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. గుడివాడలో అన్న క్యాంటీన్‌ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడా రు.' 'గుడివాడకు తెదేపా ఎప్పుడూ రుణపడి ఉంటుంది. గత ప్రభుత్వ దుర్మార్గమైన కార్య క్రమాల వల్ల అన్న క్యాం టీన్లను మళ్లీ ప్రారంభించుకోవాల్సి వచ్చింది. గుడివాడలో మూడు అన్న క్యాంటీన్లను పెడుతున్నాం. ఎన్టీఆర్ మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచిన నియోజకవర్గమిది. సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన తరువాత తిరుమలకు వెళ్లిన ఎన్టీఆర్ అన్నదానానికి శ్రీకారం చుట్టారు.అరకొర సంపాదనతో జీవించే వారికి అన్న క్యాంటీన్లు ఎంతగానో ఉపయోగపడతాయి. ప్రతిఒక్కరం బతికేది జానెడు పొట్ట కోసమే. కడుపు నిండా తిండి తినాలని ఆశిస్తాం. ఎంతోమంది ఆకలి తీర్చిన అన్నపూర్ణ డొక్కా సీతమ్మ. ఆమె గోదావరి దాటి వచ్చినవాళ్లకు తిండి పెట్టేవారు. అందుకే ఇప్ప టికీ ఆమెను గుర్తుపెట్టుకున్నాం. రాష్ట్ర వ్యాప్తంగా 203 అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేయనున్నాం. సెప్టెంబర్ నాటికి రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేస్తాం. అన్న క్యాంటీన్లను మూసేయొద్దని (మిగతా 3 వ పేజీలో)

## ఉభయ సభల్లో ప్రజా సమస్యలపై ఫలవంతమైన చర్చలు జరగాలి

### ఆంధ్రప్రదేశ్ స్పీకర్ అయ్యన్న పాత్రుడు



అమరావతి,15 ఆగస్టు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉభయ సభల్లో ప్రజా సమస్యలపై అర్థవంతమైన మరియు ఫలవంతమైన చర్చలు జరగాలని అప్పుడే ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిలువెత్తు నిదర్శనాలైన చట్ట సభలకు మరింత గౌరవం పెరుగుతుందని రాష్ట్ర



శాసన సభాపతి చింతకాయల అయ్యన్న పాత్రుడు పేర్కొన్నారు.78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం రాష్ట్ర శాసన సభ వద్ద జరిగిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ముందుగా జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించిన పిదన మువ్వన్నెల (మిగతా 3వ పేజీలో)

## ఎపి హైకోర్టులో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండాను అవిష్కరించిన చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్







3 వ పేజీలో

# అంగరంగ వైభవంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- అలరించిన ప్రభుత్వ శకటాలు
- ఉత్తమ అధికారులకు పురస్కారాలు
- ప్రతి ఒక్కరిలో ఉప్పొంగిన జాతీయ భావం



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) ఆగస్టు 15 : మహానుభావుల త్యాగం, విరోచితమైన పోరాటాల కృషి ఫలితంతోనే స్వాతంత్ర్యం ఫలాలు అందుకున్నామని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. 78వ స్వాతంత్ర దినోత్సవం గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. బాపట్ల జిల్లా కేంద్రంలో స్వాతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ముస్తాబు చేసిన పోలీస్ కవాతు మైదానం త్రివర్ణ పతాకాలు, ప్రేక్షకులతో నిండిపోయింది. స్వాతంత్ర వేడుకల్లో రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్ జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. పోలీసులు నిర్వహించిన కవాత్ ను ఆయన పరిశీలించారు.



పుష్పాలతో అలంకరించిన ప్రత్యేక వాహనంలో మంత్రి, పార్లమెంటు సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్, జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, ఎస్పీ తుషార్ డూడి, సంయుక్త కలెక్టర్ బి సుబ్బారావు, బాపట్ల, చీరాల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ, ఎం మాలకొండయ్య కలిసి ప్రాంగణంలో పర్యటించారు. దేశభక్తి గీతాలకు విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను ఎంతగానో అలరించాయి. చిన్నారుల కేరింతలు, ప్రేక్షకుల కరతాల ధ్వనులు అంబరాన్ని అంటాయి. అభివృద్ధి, సంక్షేమాన్ని చాటి చెప్పేలా శకటాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు మదినిండా జాతీయ భావం నింపుకుని కేరింతలతో ప్రదర్శనలను మరింత



ప్రోత్సహించారు. అనంతరం స్వాతంత్ర ఉద్యమంలో అసువులు బాసిన సమరయోధుల కుమారులను మంత్రి ఘనంగా సత్కరించారు. ఇది ప్రజా ప్రభుత్వం కాబట్టి ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని కచ్చితంగా నెరవేరుస్తుందని మంత్రి మంత్రి గొట్టిపాటి రవికుమార్ చెప్పారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టగానే నెరవేర్చారని చెప్పారు. ప్రజల ఆస్తులను కాపాడటానికి ప్రభుత్వం తక్షణమే పలు నిర్ణయాలను తీసుకుందన్నారు. ప్రజలను భయపెట్టిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేశామని స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే హామీని అమలు చేయడం సాహసోపేత నిర్ణయం అన్నారు. జగనన్న పాసుపుస్తకాలను రద్దుచేసి ఏపీ రాష్ట్ర ప్రభుత్వం రాజ భద్రతో



పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్న ప్రజా ప్రభుత్వమని ఆయన పునరుద్ఘాటించారు. సమిష్టి కృషితోనే బాపట్ల జిల్లా అభివృద్ధి బాటలో పయనిస్తుందన్నారు. అందరి భాగస్వామ్యంతోనే పురోభివృద్ధి సాధ్యమన్నారు. ఒకవైపు అధికారులు, మరోవైపు ప్రజల సహకారంతోనే జిల్లాను మరింత ముందంజలోకి తీసుకు వెళ్తామన్నారు. అన్ని ప్రాంతాలు, అన్ని సామాజిక వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, జిల్లా అధికారులు, ప్రముఖులు, పెద్ద సంఖ్యలో ప్రజలు, పాల్గొన్నారు.



## మండల వ్యాప్తంగా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



( చెన్నూరు ) ఆగస్టు 15 : 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల లలో గురువారం అధికారులు, ప్రజా ప్రతినిధులు గురువారం జాతీయ జెండాను ఎగురవేసి జనగణమన, వందేమాతరం గీతాలను ఆలపించి జాతీయ జెండా కు గౌరవ వందనం చేశారు , చెన్నూరు పంచాయతీ కార్యాలయంలో ఆగస్టు 15 పురస్కరించుకొని సర్పంచ్ సర్పంచ్ సిద్ది గారి వెంకటసుబ్బయ్య నేతృత్వంలో జాతీయ జెండాను ఎగరవేశారు, అదేవిధంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీ పి చీర్ల సురేష్ బాబు.జాతీయ జెండాను ఎగురవేశారు, చెన్నూరు పోలీస్ స్టేషన్ ఆవరణలో సీఐ పురుషోత్తం రాజు జాతీయ జెండాను ఎగురవేశారు, ఎం ఆర్ సి కార్యాలయం ఎదుట ఎంఈఓ 2 సునీత జాతీయ పతాకం ఆవిష్కరించారు.అదేవిధంగా తాసిల్దార్



కార్యాలయం లోతహసీల్దార్, జీవన్ చంద్రశేఖర్ జాతీయ జెండా ఎగురవేశారు.. అలాగే జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో జాతీయ జెండాను ఎగురవేశారు, ఈ కార్యక్రమంలో ఈ ఓపిఆర్డి సురేష్ బాబు , ఎంపీపీ చీర్లసురేష్ బాబు .కల్లూరి విజయభాస్కర్ రెడ్డి, కార్యదర్శి రామసుబ్బారెడ్డి, ,ఎంపీటీసీ లు ముది రెడ్డి సుబ్బారెడ్డి, దుంప నాగిరెడ్డి, పి, చంద్రశేఖర్, సాదిక్ అలీ, అధికారులు , ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సమరయోధుల స్మరణ ప్రతి ఒక్కరి బాధ్యత



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) ఆగస్టు 15 : 78 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బాపట్ల పట్టణం లోని బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం కార్యాలయం ఆవరణలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మరియు ఎంపీటీసీ సభ్యులు తాంద్ర సాంబశివరావు జాతీయజెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా తాంద్ర సాంబశివరావు మాట్లాడుతూ మాజీ సైనికులు మరియు కుటుంబ సభ్యులతో కలిసి ఇంత పెద్ద ఎత్తున స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జరుపుకోవటం సంతోష దాయకం అన్నారు. కొన్ని లక్షల మంది స్వాతంత్ర్య సమర యోధుల బలిదానాలతో వచ్చిన స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉ ందన్నారు. సమర యోధుల త్యాగాలను స్మరించుకుని వారికి మాజీ సైనికులతో కలిసి జోహార్లు అర్పించారు. రాజ్యాంగానికి కట్టుబడుతూ భిన్నత్వంలో ఏకత్వానికి నిదర్శనంగా కులాలకు మతాలకు అతీతంగా కలిసి ఉంటూ భారతీయులు అందరికీ స్ఫూర్తిగా మాజీ సైనికులు నిలవాలి అని పిలుపునిచ్చారు. వందేమాతర గీతంతో మొదలు పెట్టిన కార్యక్రమాన్ని జాతీయగీతమైన జనగణమణ తో ముగించి మాజీ సైనికులు దేశభక్తిని చాటారు. కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ ఉ పాధ్యక్షులు పుట్టా ఆది శేష రెడ్డి, సెక్రటరీ సయ్యద్ అఖిల్, ట్రెజరర్ పువ్వాడ యల్లమంద, ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు, బాపట్ల జిల్లా కమిటీ కార్యవర్గ సభ్యురాలు మాధవీలత సహా మాజీ సైనికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా 78 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



రాయల్ జర్నలిజం ( రామసముద్రం ) ఆగస్టు15 : రామసముద్రం మండలం లో వైభవంగా 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు.మండల కేంద్రం లోని ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీపీ కుసుమకుమారి సచివాలయం లో సర్పంచ్ కవితమ్మ,మండల టిడిపి అధ్యక్షులు విజయ్ గౌడ్ స్వాతంత్ర సమరయోధులు చిత్ర పటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం జాతీయ జెండా ఎగరవేశారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ నిర్మలాదేవి నందు పంచాయతీ పాలన అధికారి రమణ చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళులుఅర్పించారు జెండా ఎగురు వేసి వందనం చేశారు, తహసీల్దార్ కార్యాలయం నందు తహసీల్దార్ నిర్మాలాదేవి, డీటీ శ్రీనివాసరావు,రెవిన్యూ సిబ్బంది. స్థానిక ఎం ఈ ఓ కార్యాలయం దగ్గర ఎంఈఓ హేమలత ఎమ్మార్సీ సిబ్బంది. శ్రీ శక్తి భవనం నందు ఏపీఎం సుబ్రహ్మణ్యం, ఏపీవో గౌరీ శంకర్,స్థానిక ప్రభుత్వ వైద్యశాల నందు డాక్టర్ లీల వైద్య సిబ్బంది, స్థానిక విద్యుత్తు కేంద్రం నందు కరెంటు ఏ ఈ మస్తాన్ నందు జెండా ఎగురు వేసి వందనం చేశారు.మరియు పోలీస్ సిబ్బంది చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు.అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాల, వెటర్నరీ సిబ్బంది. అలాగే ఆదర్శ పాఠశాల నందు ప్రిన్సిపాల్ మునిస్వామినాయక్ స్వాతంత్ర దినోత్సవం మహోత్సవం వైభవంగా నిర్వహించడం జరిగింది.కేంద్రం లోని జడ్పీ హైస్కూల్ హెచ్ ఎం చిట్టి బాబు,తూర్పు పాఠశాల హెచ్ ఎం హేమలత,మట్లవారి పల్లె జడ్పీ హైస్కూల్ హెచ్ఎం బాలసుబ్రమణ్యం వారి పాఠశాల విద్యార్థులు వ్యాసరచన, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.పోటీలో గెలిచినవారికి బహుమతులు ప్రధానం చేశారు,అలాగే మండలం లోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో వైభవంగా స్వాతంత్ర వేడుకలు జరిగాయి.మండలం లోని పలు సచివాలయాలలో సర్పంచ్ లు జెండా ఆవిష్కరణ చేశారు.ఈ స్వాతంత్ర వేడుకల్లో పాల్గొన్నా ఎంపీటీసీలు సర్పంచులు వైస్ ఎంపీపీ వెంకటరమణారెడ్డి,వె ంకటరమణారెడ్డి, సర్పంచ్ రెడ్డప్ప నాయుడు,మాజీ జెడ్పిటిసి శివశంకర్,ఆదర్శ పాఠశాల చైర్మన్ బాలాజీ, మట్లవారి పల్లె పాఠశాల చైర్మన్ కృష్ణప్ప,నాగప్ప,అన్ని పాఠశాలల చైర్మన్లు, చిన్ను స్వామి, రాజస్వామి,శివకుమార్, రమేష్,మాజీ టిడిపి అధ్యక్షుడు కృష్ణంరాజు,ప్రజా ప్రతినిధులు, అధికారులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎందరో ప్రాణత్యాగమే మన ఈ స్వాతంత్ర్యం



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) ఆగస్టు 15 : ఎంతోమంది ప్రాణత్యాగాలు, పోరాట వీరుల బలిదానంతోనే స్వాతంత్ర ఫలాలు అందుకున్నామని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. 78వ స్వాతంత్ర దినోత్సవంలో భాగంగా గురువారం స్థానిక కలెక్టరేట్ పై జాతీయ జెండాను జిల్లా కలెక్టర్ ఎగురవేశారు. త్రివర్ణ పతాకానికి ఆయన సెల్యూట్ చేసిన తదుపరి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా కలెక్టర్ ప్రజలందరికీ స్వాతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రజలనుద్దేశించి ఆయన ప్రసంగించారు. మహనీయుల త్యాగాల స్ఫూర్తితో ప్రభుత్వ యంత్రాంగం పనిచేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. భావితరాలకు మంచి సమాజం నిర్మిద్దామని పిలుపునిచ్చారు. బానిసత్వం నుంచి భారతదేశానికి స్వేచ్ఛ కావాలని ఎంతోమంది తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాటాలు చేశారని వివరించారు. స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరు గుర్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రజలందరికీ శ్వేచ్ఛా



వాయువులు ఇందులో రావాలని జాతీయ భావంతో చేసిన పోరాటాలు మన కళ్ళముందే ఉన్నాయని చెప్పారు. 183 దేశాలలో కొన్ని దేశాలు నేటికీ బానిసత్వంలోనే ఉన్నాయని తెలిపారు. నేటి యువతరానికి బానిసత్వం, స్వేచ్ఛపై అవగాహన లేకపోవడం బాధాకరమన్నారు. స్వాతంత్ర ఫలాలు ప్రజలందరికీ అందించడమే ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. స్వాతంత్రం స్ఫూర్తితో అధికారులు పనిచేయాలని ఆయన పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ బి సుబ్బారావు, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, జిల్లాఅధికారులు,కలెక్టరేటుసిబ్బంది, పాల్గొన్నారు.

## జిల్లా కోర్టు ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) ఆగస్టు 15 : జిల్లా కోర్టు ప్రాంగణము నందు గురువారము 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ జి. వాణి జెండా ఎగురవేసి, స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని ఈ దేశ స్వాతంత్ర్యం కోసం సర్వం త్యాగం చేసిన మహానుభావులు అందరికీ ఘనంగా నివాళులు అర్పించారు, వారి త్యాగాలను కొనియాడారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు విన్నకోట సత్య ప్రసాద్ మాట్లాడుతూ అందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి ఈ దేశంలో ఇంకా మిగిలి ఉన్న పేదరిక నిర్మూలన జరగాలని, సామాన్య పేద ప్రజలకు అందుబాటులోకి రావాలని ఇందుకు పాలకులు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఎం. పవన్ కుమార్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి, న్యాయవాదులు ఎన్. నరసింహారావు, జెడ్ భాషా, ఆర్. వెంకటేశ్వర్లు, భీమా లీలా కృష్ణ, సిహెచ్. నాగయ్య, కె. రవిబాబు, శ్యామల దేవి, శ్రీరామ్ మూర్తి, ప్రేమ్చంద్, జిఎస్. నాగమోహిని, బి. కమల్ కుమార్, ఫిలిప్, కొత్త నాగలక్ష్మి, కుమారి దివ్య, మాధురి, బండి రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మడితాటికి ఉత్తమ సేవా పురస్కారం

రాయల్ జర్నలిజం (రాయచోటి) ఆగస్టు 15 : రాయచోటి జిల్లా కేంద్రంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో గురువారం ఉదయం జరిగిన78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో గౌరవ రాష్ట్ర రవాణా యువజన, క్రీడ శాఖ మంత్రి వర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ చేతుల మీదుగా స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా సెక్రెటరీ మడితాటి నరసింహారెడ్డి ఉ త్తమ సేవా పురస్కారాన్ని అందుకున్నారు. ఈయన సెక్రటరీగా బాధ్యతలు చేపట్టిన కొద్ది కాలంలోనే స్కౌట్ ఉద్యమాన్ని బలోపేతం చేయడమే కాకుండా జిల్లాలో స్కౌట్స్ అండ్ గైడ్స్ సేవలను దశదిశలా వ్యాపింప చేశారు. అంతేకాకుండా స్కౌట్ విద్యార్థులలో క్రమశిక్షణ, సేవాభావం పెంపొందించడంలో విశేష కృషి



చేస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ ధికారి డీఈవో శివ ప్రకాష్ రెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ ప్రసాద్ బాబు, నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర బాధ్యులు కొండూరు శ్రీనివాసరాజు తదితరులు మడితాటి నరసింహారెడ్డి కి అభినందనలు తెలియజేశారు.

## పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు ఘన సన్మానం



రాయల్ జర్నలిజం ( చెన్నూరు ) ఆగస్టు 15 : 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని చెన్నూరు మేజర్ గ్రామపంచాయతీ అధికారులు ప్రజా ప్రతినిధులు కలిసి పంచాయతీ పరిధిలో పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్న 25 మందిని ఘనంగా సన్మానించారు. గురువారం ఉదయం చెన్నూరు గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణంలో చెన్నూరు సర్పంచ్. వెంకటసుబ్బయ్య( కళ్యాణ్) అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో 25 మంది పారిశు ద్ధ్య కార్మికులను సర్పంచ్ వెంకటసుబ్బయ్య. కార్యదర్శి. రామ సుబ్బారెడ్డి యువోపిఆర్డి. సురేష్ బాబు. శాలవల కప్పి పూలమాల వేయడంతోపాటు ప్రతి ఒక్కరికి స్వీట్ బాక్స్ అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ కన్న కలలు నిజమయ్యాయని వారు కొనియాడారు. గ్రామపంచాయతీ పరిధిలో పారిశుద్ధ్య పనులు నిర్వహించడంలో కార్మికులు ఎంతో కృషి చేశారని వారన్నారు. పారిశుద్ధ్య కార్మికులను సన్మానించిన వారిలో చెన్నూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు. కల్లూరు విజయ భాస్కర్ రెడ్డి. వైసిపి మండల కన్వీనర్. జి ఎస్. భాస్కర్ రెడ్డి. వైసీపీ నాయకుడు. ముదిరెడ్డి సుబ్బారెడ్డి. తెలుగుదేశం. వైసిపి. పార్టీకి చెందిన నాయకులు సన్మానించిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆస్పత్రిలో విధ్వంసం.. ఆ రెండు పార్టీల జెండాలు కనబడ్డాయి



కోల్‌కతా: వైద్యురాలిపై హత్యాచార ఘటనను తీవ్రంగా నిరసిస్తూ బుధవారం రాత్రి చేపట్టిన ఆందోళన హింసాత్మకంగా మారింది. ఆర్‌జీ కార్ వైద్య కళాశాల, ఆస్పత్రిలో గుర్తుతెలియని వ్యక్తులు విధ్వంసానికి పాల్పడటంపై పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ మండిపడ్డారు. ఆస్పత్రి వద్ద హింసాత్మక ఘటనలో భాజపా, వామపక్ష పార్టీల కార్యకర్తల ప్రమేయం ఉందని ఆరోపించారు. గవర్నర్‌ను కలిసిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. ''వైద్యురాలిపై హత్యాచారానికి వ్యతిరేకంగా జరిగిన నిరసనల్లో ఆస్పత్రి ప్రాంగణాన్ని ధ్వంసం చేసిన వారు బయటి వ్యక్తులే. కొన్ని రాజకీయ పార్టీలకు చెందిన కార్యకర్తలు ఈ హింసకు పాల్పడినట్లు నాకు సమాచారం అందింది. వామపక్షాలు, భాజపా జెండాలు కనిపించాయి. మా ఆఫీసర్స్ ఇన్‌ఛార్జి గంట పాటు కనబడలేదు.. ఆ తర్వాత గాయాలతో ఉన్నారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నా. దీంట్లో విద్యార్థుల పాత్ర ఏమీ లేదు. గతంలో మేం కూడా అనేక ఆందోళనలు నిర్వహించాం. కానీ, ఆస్పత్రి లోపల ఇలాంటి ఘటనలకు ఎన్నడూ పాల్పడలేదు. వైద్యురాలిపై దారుణానికి పాల్పడిన వారికి ఉరిశిక్ష వేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ర్యాలీ చేపడుతున్నా. ఈ కేసుకు సంబంధించిన పత్రాలన్నీ సీబీఐకి అందజేశాం. బాధిత కుటుంబానికి నా తరఫున, రాష్ట్ర ప్రజల తరఫున సానుభూతి తెలుపుతున్నాం. ఈ నేరానికి పాల్పడిన వారికి ఉరిశిక్షే సరైంది.. కానీ నిర్దోషులకు శిక్షపడొద్దు'' అన్నారు.

# పేద విద్యార్థులకు సైకిళ్ళు పంపిణి



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) ఆగస్టు 15 : పేద విద్యార్థులకు సైకిళ్ళు పంపిణి చేసి దాతృత్వం చాటుకున్న తానా మరియు డా. శ్రీనివాసుల విజయ రాంబాబు ఫౌండేషన్ వారికి నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరెంద్రవర్మ అభినందనలు తెలిపారు. గురువారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు బడికి వెళ్ళే పేద విద్యార్థులకు తానా వారి సౌజన్యంతో నరసాయపాలెం కి చెందిన డా. శ్రీనివాసుల విజయ రాంబాబు ఫౌండేషన్ ద్వారా నరెంద్రవమా చేతుల మీదుగా సైకిళ్ళను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఎంతో కాలంగా తెలుగుదేశం పార్టీ ద్వారా తమ వంతు చేయుతనిస్తున్న తానా వారికి అభినందనలు తెలిపారు. వారికి తోడుగా నేడు విద్యార్థులకు సైకిళ్ళు పంపిణి కార్యక్రమం చేపట్టిన డా. శ్రీనివాసుల విజయ రాంబాబు ఫౌండేషన్ వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

## సీఐ పురుషోత్తం రాజు



రాయల్ జర్నలిజం ( చెన్నూరు ) ఆగస్టు 15 : చెన్నూరు మండలంలో ఎవరైనా ఎంతటి వ్యక్తులైన అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సీఐ పురుషోత్తం రాజు అన్నారు,. గురువారం ఆయన చెన్నూర్ పోలీస్ స్టేషన్లో బాధ్యతలు చేపట్టారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చెన్నూరు మండలం పాడి పంటలకు, మతసామరస్యాలకు ప్రశాంతతకు ఎంతో పేరు పొందిందనదని ఇలాంటి మండలంలో ఎవరైనా అసాంఘిక శక్తులు, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని ఆయన అన్నారు, గుట్కా, గంజాయి, మట్కా, సారాయి, క్రికెట్ బెట్టింగ్ ఇసుక వంటి వాటికి పాల్పడితే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని ఆయన తెలియజేశారు, ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు నివారించడానికి తగిన చర్యలు చేపడతామని, దీనికి సంబంధించి వాహనదారులు కూడా రోడ్డు నిబంధనలు పాటించాలని ఆయన తెలియజేశారు.

# గుడివాడకు తెదేపా రుణపడి ఉంటుంది

(మొదటి పేజీ తరువాయి)

గత ప్రభుత్వానికి చెప్పినా పట్టించుకోలేదు. ప్రభుత్వం పెట్టకపోయినా దాతలు నిర్వహిస్తారని.. వారికి అవకాశం ఇవ్వాలని చెప్పినా వినలేదు. మీ పేరు పెట్టుకుని అన్నం పెట్టండని అడిగాము. అన్న క్యాంటీన్ల వద్ద రూ.5 కే భోజనం పెడుతుంటే అడ్డుకున్నారు. పేదవాళ్లకు తిండి పెట్టడం మనందరి కనీస బాధ్యత. ఇందుకు హరేకృష్ణ ఛారిటబుల్ ఫౌండేషన్ ముందుకు రావడం సంతోషం. పేదరికం లేని సమాజం కావాలన్నదే నా కల'' అని చంద్రబాబు తెలిపారు.

# సుభాష్ చంద్రబోస్‌కి ఘన నివాళి అర్పించిన ఆర్టీఐ సభ్యులు



అమరావతి,ఆగష్టు 15:స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఫోరమ్ ఫర్ ఆర్టీఐ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా జరిగాయి. కృష్ణా జిల్లా లోని అవనిగడ్డ నియోజక వర్గం మండల కేంద్రము కోడూరు లో కరెంట్ ఆఫీస్ వద్ద, రవితేజ పాఠశాలలో జాతీయ జెండా ను జాతీయ అధ్యక్షులు ప్రత్తిపాటి చంద్రమోహన్ .నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి చంద్రమోహన్, స్టేట్ యూత్ ప్రెసిడెంట్ విక్టర్ పాల్, కృష్ణా జిల్లా ఇన్చార్జి పోలన అశోక్ కుమార్లు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.తిరుపతి జిల్లా లోని ఎస్వీ బాలికల ఉన్నత పాఠశాల, గోవింద్ రాజా టిటిడి ప్రభుత్వ పాఠశాల ,ఎఫ్ ఆర్టీఐ జోనల్ కార్యాలయంలో, ఎస్ జి ఎస్ హైస్కూల్ లో జాతీయ జెండా ను జాతీయ సహాయకార్యదర్శి కె. అజయ్ ప్రసన్న కుమార్ ఆవిష్కరించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మెరిట్, పేద విద్యార్థులకు నోట్స్ పుస్తక సామాగ్రి,బహుమతులు రాష్టమహిళ అధ్యక్షులు చంద్ర కళ, లీగల్ సెల్ తిరుపతి జిల్లా అధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు ప్రశాంత్, ప్రధానకార్యదర్శి పి. వెంకటేష్, సిటీ మహిళా అధ్యక్షులు నిర్మలా దేవి, ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు గుణ,పట్టణ నాయకులు మహాలక్ష్మి,రాజు, శివ,కిరణ్, ప్రసాద్, లీల, సూర్యకుమారి, శశి కళ,లక్ష్మి, సుజాత,ప్రసన్న కుమార్ అందజేశారు. నరసరావుపేట నియోజక వర్గం లోని రొంపిచర్ల సెయింట్ పాల్ పాఠశాల లో జాతీయ జెండా ను జాతీయ ఉపాధ్యక్షులు మట్ట ప్రసాద్ ఆవిష్కరించారు. విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.కార్యక్రమాల్లో ఎం ర్ ఓ అంకమ్మరావు,గుండరాజరావు,రవిశంకర్ త్రి తదితరులు పాల్గొన్నారు. విశాఖ జిల్లాలో జిల్లా అధ్యక్షులు వడ్డాది ఉదయ్ కుమార్, శ్రీకాకుళం లో ప్రవీణ్, భీమవరం జిల్లా లో రాష్ట్ర ఉపాధ్యక్షులు మృత్యుంజయ, రవి, పాల్గొన్నారు.

# ఇందిరాగాంధీ స్టేడియంలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన సీఎం చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

కొద్ది కాలంలోనే నిలదొక్కుకున్నాం. 120కి పైగా సంక్షేమ పథకాలతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచాం. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ప్రథమంగా నిలిచాం. రూ.16 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకుని దేశం దృష్టిని ఆకర్షించాం.

**పోలవరాన్ని ముందుకు తీసుకెళ్తాం**

రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం నిర్దిష్ట నిర్ణయాలతో పాలన సాగించబోతున్నాం. నూతన ఆలోచనలతో 15 శాతం వృద్ధిరేటు సాధించడమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నాం. దేవుడి దయ వల్ల సాగునీటి ప్రాజెక్టులకు జులైలోనే జలకళ వచ్చింది. కృష్ణానదిపై ఉన్న ప్రాజెక్టులన్నీ నిండాయి. సమర్థ నీటి నిర్వహణ ద్వారా అన్ని ప్రాంతాలకు సాగునీరందిస్తాం. రైతు ఆదాయం పెంచి వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తాం. వంశధార, నాగావళి, గోదావరి, కృష్ణా, పెన్నా నదుల అనుసంధానం మా ప్రభుత్వ విధానం. గత ప్రభుత్వ అసమర్థతతో దెబ్బతిన్న పోలవరాన్ని ముందుకు తీసుకెళ్తాం.యువతకు అవకాశాలు సృష్టిస్తే అద్భుతాలు సాధిస్తారు. అందుకే నైపుణ్య గణనకు శ్రీకారం చుట్టాం. దీంతో మెరుగైన ఉపాధి అవకాశాలు లభించేలా చూస్తాం. గత ప్రభుత్వం నిర్మాణ రంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టింది. గత ప్రభుత్వ ఇసుక దోపిడీపై సీఐడీ విచారణ జరిపిస్తాం. కూటమి ప్రభుత్వం ఏర్పాటు కాగానే ఉచిత ఇసుకపై నిర్ణయం తీసుకున్నాం. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ఇసుకను ఆర్డర్ చేసుకునే వెసులుబాటు కల్పించాం. మరింత పకడ్బందీగా దీన్ని అమలు చేస్తాం.

**తప్పు చేసిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టం**

ప్రభుత్వ ఉద్యోగులంటే ప్రభుత్వంలో భాగస్వాములు. వాళ్లకు ఒకటో తేదీనే జీతాలు ఇస్తున్నాం. అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయం, సూపర్ సిక్స్‌తో 6 హామీలు ఇచ్చాం. రాష్ట్ర పరిస్థితిపై ఏడు అంశాల్లో శ్వేతపత్రాలు విడుదల చేశాం. పోలవరం, అమరావతి, రాజధాని, విద్యుత్ వంటి శాఖలపై శ్వేతపత్రాలు విడుదల చేశాం. సహజ వనరుల దోపిడీని బహిర్గతం చేస్తాం. తప్పు చేసిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టం. నాటి అక్రమాలపై లోతైన దర్యాప్తు చేయిస్తాం. అక్రమార్కులను శిక్షించి తీరుతాం'' అని చంద్రబాబు తెలిపారు.

# డాక్టర్ లీల, రెవిన్యూ ఆర్ఐ నాగరాజుకు ఉత్తమ ప్రతిభా అవార్డులు



రాయల్ జర్నలిజం ( రామసముద్రం ) ఆగస్ట్ 15 : మండలంలో ఇద్దరు అధికారులకు ఉత్తమ ప్రతిభా అవార్డులు వరించాయి. అన్నమయ్య జిల్లా రాయచోటిలో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో మంత్రి రాంప్రసాద్ రెడ్డి,కలెక్టర్ శ్రీధర్ చామకోరి చేతులు మీదుగా అందుకున్నారు.ఈ అవార్డులు అందుకున్న రామసముద్రం ప్రభుత్వ వైద్యశాలలో విధులు నిర్వహిస్తున్నటువంటి డాక్టర్ లీలా హాస్పిటల్ ఆమె వచ్చిన తర్వాత ఎన్నో మార్పులకు చోటు చేసుకుంది.ప్రజలు పట్ల రోగులు పట్ల ఎంతో ఆపేయకంగా పలకరించి ప్రజలకు సేవచేస్తుంది. అందుకుగాను ఈ అవార్డు ఆమెను వరించింది.రెవిన్యూ అధికారి ఆర్ ఐ నాగరాజు విధి నిర్వహణలో చేత చక్యంగా రైతులకు ప్రజలకు వర్క్ లో ఎంతో బాధ్యతగా విధులు నిర్వహిస్తారు.ఈ సందర్భంగా అధికారులు రాజకీయ నాయకులు సహచర సిబ్బంది. వీరి ఇద్దరిని అభినందనలు తెలిపారు.

# రాష్ట్ర పునర్నిర్మాణం కోసం అడుగులు వేస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)



పాలించిన లాల్ బహుదూర్ శాస్త్రి, అపర దుర్గగా పేరు గాంచిన శ్రీమతి ఇందిరా గాంధీ, ఆర్థిక సంక్షోభం నుంచి దేశాన్ని బయటకు తీసుకొచ్చిన గొప్ప నేత పీవీ నరసింహారావు, పోఖ్రాన్ లో అణు బాంబు పరీక్ష చేసి శత్రు దేశాలకు వెన్నులో వణుకు పుట్టించిన అటల్ బిహారీ వాజ్ పేయి, పాతతరం నేతల్లా కాకుండా మా దేశం మీద దాడి చేస్తే మీకు అదే తరహాలో సమాధానం చెబుతామని నిరూపించిన గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ వరకు ఈ దేశం ఎందరో గొప్ప నేతలను చూసింది. స్వాతంత్ర్య దినోత్సవం అంటే చాక్లెట్లు పంచుకోవడానికో, సెలవు దినంగా ఎంజాయ్ చేయడానికో కాదు. దేశం కోసం పోరాడిన ఎందరో త్యాగధనులు, వారి పోరాటాలను గుర్తు చేసుకోవాల్సిన సమయం ఇది.ఇలాంటి గొప్ప నేలలో స్వాతంత్ర్య దినోత్సవం నిర్వహించుకోవడం సంతోషంగా ఉంది.

**పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేస్తున్నాం**

పంచాయతీరాజ్ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు మూడు కీలక నిర్ణయాలు తీసుకున్నాం. గ్రామ పంచాయతీలకు ఆర్థిక పరిపుష్టి, సర్పంచుల వ్యవస్థకు గౌరవం తీసుకురావడం,నిధుల కొరత నుంచి బయటపడేయడంపై దృష్టి సారించాం. ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా రక్షిత మంచినీటి పథకం అమలకు జల్ జీవన్ మిషన్ నిధులను సమర్థంగా వినియోగించుకుంటాం. గత ప్రభుత్వంలో జల్ జీవన్ మిషన్ నిధుల్లో రూ.4 వేల కోట్లు కేవలం పైపులైను పనులకు వినియోగించారు. దీనివల్ల ఎవరికీ లాభం లేకపోయింది. నిధులను దుర్వినియోగం చేసే వారు చట్టం నుంచి తప్పించుకోలేరు. యువతకు నైపుణ్యాల అభివృద్ధి కోసం దృష్టి సారించి వారికి ఉపాధి అవకాశాలు సృష్టిస్తాం. 20 లక్షల ఉద్యోగాలు ఇవ్వాలనేది లక్ష్యం. దానికి అనుగుణంగా పెట్టుబడులు తీసుకొచ్చి, పరిశ్రమలకు అనువుగా రాష్ట్రాన్ని తయారు చేస్తాం.

**సోషల్ మీడియాలో తప్పుగా మాట్లాడే వారిపై నిఘా పెడతాం**

గత ప్రభుత్వంలో శాంతిభద్రతలు పూర్తిగా అదుపు తప్పాయి. మాదక ద్రవ్యాలు, గంజాయి రాష్ట్రమంతటా పాకింది. దీన్ని నివారించాలి. యువతను గంజాయి మత్తు నుంచి బయటకు తీసుకురావాలి. మాదకద్రవ్య రహిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సాధించాలి. సోషల్ మీడియాలో మహిళలను, ఆడబిడ్డలను కించపరిచేలా అసభ్యంగా మాట్లాడే వారిపై నిఘాపెడతాం. పోస్టుల దగ్గర నుంచి మెసేజుల వరకు ఆడబిడ్డలపై వేధింపులకు పాల్పడే వారిని వదిలే ప్రసక్తి లేదు. మహిళలపై దాడులు, నేరాల నివారణకు కూటమి ప్రభుత్వం పూర్తిస్థాయి కట్టుబడి పనిచేస్తుంది. క్షేత్రస్థాయిలో అధికారులు ఈ విషయంలో స్వేచ్ఛగా పని చేసేలా చూస్తాం. ఆడబిడ్డల రక్షణకు, వారిపై నేరాలకు పాల్పడే వారిపై కఠినంగా ఉంటాం. ఈ కార్యక్రమంలో కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్యేలు వనమాడి కొండబాబు, పంతం నానాజీ, కలెక్టర్ షాన్ మోహన్ సగిలి, ఎస్పీ విక్రాంత్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం జలాశయం నుంచి సోమశిల జలాశయంలోకి వరద నీరు

## చెన్నూరు వద్ద పెన్నా నదిలో నీటి ఉధృతి



రాయల్ జర్నలిజం ( చెన్నూరు ) ఆగస్టు 15 : శ్రీశైలం జలాశయం అనుబంధంగా పోతిరెడ్డిపాడు రెగ్యులేటర్ నుంచి శ్రీశైలం జలాశయం వరద నీరును నంద్యాల సమీపంలో కుందూ నదిలోకి వదలడంతో అక్కడ నుంచి వల్లూరు మండలం ఆదినిమాయపల్లి ఆనకట్ట వద్ద పెన్నా నదిలో చేరుతున్నది. ఆదినిమాయపల్లి ఆనకట్ట ద్వారా చెన్నూరు మీదుగా ప్రవహిస్తూ సోమశిల జలాశయంలోకి వరద నీరు పరుగులు పెడుతున్నది. ప్రస్తుతం పెన్నా నదిలో 10వేల 520 క్యూషకులు వరద నీరు ప్రవహిస్తున్నది. గత ఐదు రోజులుగా పెన్నా నదిలో పదివేల క్యూషకులు తగ్గకుండా నీరు సోమశిల జలాశయంలోకి వెళ్తున్నది. వల్లూరు మండలం ఆది నిమ్మాయిపల్లి ఆనకట్ట వద్ద నుంచి కడప మెయిన్ కెనాల్ కు 150 క్యూసెక్కులు పైబడి కేసీ కెనాల్ అధికారులు వదులుతున్నారు. కడప. పాత కడప. చెన్నూరు మండలంలో కేసీ కెనాల్ ఆయకట్టులో నీటిని వినియోగ ఇస్తున్నారు. పెన్నా నదిలో వరద నీటి ప్రవాహాన్ని ఆది నిమ్మాయిపల్లి ఆనకట్ట వద్ద కెసి కెనాల్ ఏఈ జమాల్ వల్లి వారి సిబ్బంది నీటి ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు అంచనా వేస్తున్నారు. అలాగే చెన్నూరు వద్ద కొండపేట. చెన్నూరు . పెన్నా నది వంతెన పైనుంచి చెన్నూరు కు చెందిన సెంట్రల్ వాటర్ కమిషనర్ అధికారులు వారి సిబ్బంది నీటి ప్రవాహాన్ని అంచనా వేస్తున్నారు. పెన్నా నదిలో నీటి ప్రవాహం అధికంగా ఉండడంతో నదిలోకి ఎవరు దిగొద్దని మండల రెవెన్యూ అధికారులు ఆదేశించారు.

# ఉభయ సభల్లో ప్రజా సమస్యలపై ఫలవంతమైన చర్చలు జరగాలి

(మొదటి పేజీ తరువాయి)

జాతీయ పతాకావిష్కరణ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరావతి రాజధానిలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించుకోవడం ఆనందంగా ఉందని ముందుగా రాష్ట్ర ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతో మంది స్వాతంత్ర్య సమర యోధులు చేసిన త్యాగాల ఫలితంగా నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛాయుత జీవనమని గుర్తు చేశారు.కావున ఆనాటి స్వాతంత్ర్య పోరాటంలో అలుపెరుగని పోరాటం చేసిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను మనం ఎల్లప్పుడూ గుర్తించు కోవాల్సిన అవసరం ఉందని స్పీకర్ అయ్యన్న పాత్రుడు సూచించారు. ప్రజాస్వామ్యానికి దేవాలాయాలుగా భాసిల్లే చట్టసభల్లో ముఖ్యంగా రాష్ట్ర అసెంబ్లీ ఉభయ సభల్లో ప్రజా సమస్యలకు సంబంధించిన అనేక అంశాలపై అర్ధవంతమైన మరియు ఫలవంతమైన చర్చ జరగాలని అప్పుడే చట్ట సభలపై మరింత గౌరవం పెరుగుతుందని స్పీకర్ అయ్యన్న పాత్రుడు పేర్కొన్నారు.రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న కృషిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అయ్యన్న పాత్రుడు ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ సూర్యదేవర,ఉప కార్యదర్శులు పివి సుబ్బారెడ్డి,రాజ్ కుమార్,పలువురు అసెంబ్లీ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# ఎపి హైకోర్టులో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

అమరావతి, ఆగస్టు 15 : రాష్ట్ర రాజధాని అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం జరిగిన ఈవేడుకలకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ముఖ్య అతిధిగా పాల్గొని మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా జస్టిస్ ఠాకూర్ మాట్లాడుతూ స్వరాజ్యం, స్వపరిపాలన భారతీయుల జన్మహక్కు అంటూ నినాదాలు చేస్తూ స్వాతంత్ర్య సాధనకై ఎంతో మంది తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి వలస వాదుల పాన నుండి భారత దేశాన్నికి విముక్తి కలిగించారన్నారు. నేడు అటువంటి మహానుభావుల అందరినీ స్మరించుకుంటూ శిరస్సు వంచి ప్రణామాలు చేయాల్సిన శుభదినం అన్నారు. వారి దేశభక్తి, జాతీయవాదం ప్రస్తుత మరియు రానున్న తరాలవారికి ఎంతో స్ఫూర్తిదాయకం అన్నారు. దేశ సమైఖ్యతను, సమగ్రతను కాపాడేందుకు సరిహద్దుల్లో నిరంతరం పాటుపడుతున్న సాయుధ ధళాల సేవలకు మనం అందరం ఎల్లవేళలా కృతజ్ఞులై ఉండాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. ఈ స్వాతంత్ర్య దినోత్సవం సందర్బంగా చట్టాన్ని గౌరవించే పౌరులుగా సమిష్టిగా పనిచేస్తూ దేశ గౌరవం, సార్వభౌమత్వం మరియు ఐక్యతను కాపాడాల్సిన భాద్యత ప్రతి పౌరునిపై ఉందనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాల్సి ఉందన్నారు.ప్రజలు స్వేచ్ఛా స్వాత్యంత్ర్యాలతో సమానంగా జీవించే విధంగా భారత రాజ్యాంగ పరంగా ప్రాథమిక హక్కులను కల్పించడం జరిగిందన్నారు. రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక సూత్రాలు సమ్మిళిత సమాజాన్ని ఏర్పాటు చేసుకునేందుకు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఎంతగానో దోహదపడుతున్నాయన్నారు. చైల్డు రైట్స్, జ్యువెనైల్ జస్టిస్, మహిళా సాధికారత తదితర చట్టాలు సమ్మిళిత సమాజానికి మైలు రాళ్లవంటివి అన్నారు. అధికార వికేంద్రీకరణ, ఎన్నికలు, పార్లమెంటరీ మరియు న్యాయ వ్యవస్థలపై ప్రజలకు ఉన్న విశ్వాసం, నమ్మకంతోనే ప్రజాస్వామ్య వ్యవస్థ పరిడవిల్లుతుందన్నారు. ఈ మధ్య జరిగిన ఎన్నికల్లో ఓటర్ల శాతం పెరగడం అనేది ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజలకు ఉన్న విశ్వాసానికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో బాగంగా హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షులు కె.చిదంబరం మాట్లాడుతూ భారత స్వాతంత్ర్యోద్యమంలో ఆంధ్రప్రదేశ్ లోని తెనాలికి చెందిన యువ లాయర్ కొండా వెంకటప్పయ్య మరియు చీరాల-పేరాల ఉద్యమంలో దుగ్గిరాల గోపాల కృష్ణయ్యం కీలకమైన పాత్రలను పోషిస్తూ ప్రజలు పెద్ద ఎత్తున స్వాతంత్ర్యోద్యంలో పాల్గొనెలా ప్రోత్సహించడమే కాకుండా బ్రిటీష్ వారి అనుచిత చట్టాలను తమకున్న లీగల్ అనుభవంతో ఎదుర్కోవడం జరిగిందన్నారు. ఎపి బార్ కౌన్సిల్ అధ్యక్షులు ఎన్.ద్వారకానాథ్ రెడ్డి మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ అనుసరించిన అహింస, సత్యాగ్రహం విధానాలు భారత దేశానికి స్వాతంత్ర్యాన్ని సిద్దింపచేయడంలో ఎంతో కీలక పాత్రలు పోషించాయన్నారు. అడ్వొకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ మచిలీపట్నంలో జన్మించిన శ్రీ పింగళి వెంకయ్య ప్రజాస్వామ్య, రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతిబింబిచే విధంగా జాతీయ జండాను రూపొందించి దేశంపై తనకు ఉన్న భక్తిని చాటుకున్నారన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు హైకోర్టు న్యాయ మూర్తులు, వారి కుటుంబ సభ్యులు, అదనపు అడ్వకేట్ జనరల్ సాంబశివ ప్రతాప్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.లక్ష్మీనారాయణ, హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ వై.లక్ష్మణరావు, పలువురు ఇతర రిజిస్ట్రార్లు, సీనియర్ న్యాయవాదులు,బార్ అసోసియేషన్, బార్ కౌన్సిల్ సభ్యులు,ఎపి లీగల్ సర్వీసెస్ అధారిటీ,ఎపి జుడీషియల్ అకాడమీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుపై జగన్ కేసుల సమీక్ష తప్పదా ? హైకోర్టు కీలక వ్యాఖ్యలు..!




అమరావతి : ఏపీలో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి విపక్ష నేత, ప్రస్తుత సీఎం చంద్రబాబుపై పలు సివిల్, క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. ఇందులో స్కిల్ డెవలప్మెంట్ స్కాం, అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్ మెంట్ వ్యవహారం, మద్యం, మైనింగ్ అనుమతుల వంటివి ఉన్నాయి. వీటిపై గతంలో సుప్రీంకోర్టు వరకూ వెళ్లి బెయిల్ తెచ్చుకున్న చంద్రబాబు ఎన్నికల్లో పోటీ చేసి గెలిచారు. అయితే ఇప్పుడు వాటిని కొనసాగించాలా వద్దా అన్న ప్రశ్న ప్రభుత్వానికి ఎదురవుతోంది. సహజంగా అయితే వాటిని వెనక్కి తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధం కావాల్సి ఉంది. ఇదే అంశం హైకోర్టులో ప్రస్తావనకు వచ్చింది. గతంలో వైసీపీ హయాంలో చంద్రబాబుతో పాటు టీడీపీ నేత నారాయణ, ఇతరులపై దాఖలైన పలు కేసుల విచారణను సీబీఐ, ఈడీకి అప్పగించాలని కోరుతూ విజయవాడకు చెందిన ఓ జర్నలిస్టు దాఖలు చేసిన పిటిషన్ పై హైకోర్టు విచారణ జరిపింది. ప్రస్తుతం ఎన్డీయే ప్రభుత్వం అధికారంలో ఉంది కాబట్టి ఆయా కేసుల్ని సమీక్షించి వెనక్కి తీసుకునే అవకాశం ఉందని, కాబట్టి వాటిని సీబీఐ, ఈడీకి అప్పగించాలని పిటిషనర్ హైకోర్టును కోరారు. దీనిపై స్పందించిన హైకోర్టు విచారణ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేసింది. గతంలో వైసీపీ ప్రభుత్వం నమోదు చేసిన కేసులను ఇప్పటి ప్రభుత్వం సమీక్షించకుండా ఎలా ఉత్తర్వులు ఇవ్వగలమని పిటిషనర్ ను ప్రశ్నించింది. ఆయా కేసుల హేతుబద్ధతను తెలుసుకుని, వాటిని ఉపసంహరించాలా వద్దా అన్న అంశం ప్రభుత్వ పరిధిలోనే ఉంటుందని తెలిపింది. ఇప్పటివరకూ ప్రభుత్వం ఆయా కేసుల్ని ఉపసంహరించుకుంటూ ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వని విషయాన్ని గుర్తుచేసింది. అదే సమయంలో చంద్రబాబుపై నమోదైన కేసులపై అభిప్రా యం కోరుతూ సీఎస్, హోంశాఖ కార్యదర్శికి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను సెప్టెంబర్ 11కు వాయిదా వేసింది.

# టీడీపీ నేత ట్వీట్‌తో ఆ మహిళా ఐఏఎస్ పోస్టింగ్ రద్దు-షాకింగ్..!



అమరావతి : ఏపీలో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పనిచేసిన పలువురు అఖిల భారత సర్వీస్ అధికారులపై కూటమి సర్కార్ వరుసగా కొరడా ఝుళిపిస్తోంది. ఇదే క్రమంలో తాజాగా 11 మంది పోస్టింగ్ లేని ఐపీఎస్ అధికారుల్ని హెడ్ క్వార్టర్స్ వదిలివెళ్లకుండా డీజీపీ ఆఫీసుకు రోజూ వచ్చి హాజరు వేసి ఉదయం నుంచి సాయంత్రం వరకూ కూర్చుని వెళ్లాలని ఆదేశించిన ప్రభుత్వం.

**ఇదే క్రమంలో మరో సంచలన నిర్ణయం తీసుకుంది.**

తాజా బదిలీల్లో అనంతపురం జిల్లా జాయింట్ కలెక్టర్ గా యువ మహిళా ఐఏఎస్ అధికారిణి డి హరితను ఏపీ ప్రభుత్వం నియమించింది. దీంతో ఆమె వెళ్లి విధుల్లో జాయిన్ అయ్యేందుకు ఆమె సిద్ధమవుతున్నారు. అయితే ఏమైందో ఏమో కానీ నిన్న ఉన్నట్లుండి ప్రభుత్వం ఆమె పోస్టింగ్ ను రద్దు చేస్తూ సంచలన ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఆమెను సాధారణ పరిపాలన శాఖలో రిపోర్టు చేయాలని సీఎస్ నీరభ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు ఇచ్చారు. ఆరా తీస్తే అసలు విషయం తెలిసింది. నెల్లూరు జిల్లాకు చెందిన టీడీపీ సీనియర్ నేత ఆనం వెంకట రమణారెడ్డి ఈ మధ్య ఓ ట్వీట్ చేశారు. గతంలో నెల్లూరు కమిషనర్ గా పనిచేసిన కన్ఫర్డ్ ఐఏఎస్ అధికారిణి డి హరిత తాను చూసిన అత్యంత అత్యంత అవినీతిపరులైన ఐఏఎస్ ఆఫీసర్లలో ఒకరని ఆనం అందులో పేర్కొన్నారు. తిరుపతి కార్పొరేషన్‌లో టిడిఆర్ స్కామ్ యొక్క రూపశిల్పి అని కూడా తెలిపారు. దీంతో ఈ ట్వీట్ ప్రభుత్వ వర్గాల్లో చర్చనీయాంశమైంది. దీనిపై ప్రభుత్వం ఆరా తీయడం, గతంలో ఆమె వైసీపీ నేతలు చెప్పినట్లు విని అక్రమాలకు అండగా నిలిచారని నిర్ధారణకు రావడం, ఆమెపై వేటు వేయడం చకచకా జరిగిపోయాయి.

# మంత్రి నారా లోకేష్ జాతీయ పతాకాన్ని ఎగురవేస్తోండగా..కలకలం!




అమరావతి : దేశ 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని దేశ ప్రజలు ఘనంగా జరుపుకొంటోన్నారు. దేశ రాజధానిలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ ఉదయం ఎర్రకోటపై జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయడం వరుసగా ఇది 11వ సారి. 2014 ఆగస్టు 15వ తేదీ నుంచి ఇప్పటివరకు ఆయన వరుసగా రెడ్ ఫోర్ట్‌పై మువ్వన్నెలను రెపరెపలాడించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ కార్యక్రమం కన్నుల పండువగా సాగింది. విజయవాడలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన ఈ వేడుకల సందర్భంగా మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఐటీ, మావన వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్.. గుంటూరులో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. జిల్లాకు చెందిన పలువురు పాలన, పోలీసు ఉన్నతాధికారులు, వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు ఇందులో పాల్గొన్నారు. మంత్రి నారా లోకేష్.. జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యగా డ్రోన్లను ఎగురవేయడాన్ని నిషేధించారు పోలీసులు. అయినప్పటికీ- ఓ డ్రోన్ కలకలం సృష్టించింది. ఎలాంటి ముందస్తు అనుమతులు లేకుండా.. అనధికారిక ఓ మహిళ యూట్యూబర్ డ్రోన్‌ను ఎగురవేశారు. మంత్రి నారా లోకేష్ పాల్గొన్న ఈ కార్యక్రమం మొత్తాన్నీ డ్రోన్స్‌తో చిత్రీకరించే ప్రయత్నం చేశారు. దీనికోసం ఆ మహిళా యూట్యూబర్ ఎలాంటి ముందస్తు అనుమతులను కూడా తీసుకోలేదు. తాను నిర్వహిస్తోన్న ఓ యూట్యూబ్ ఛానల్ కోసం డ్రోన్‌ను ఎగురవేశారు. దాని ద్వారా ఈ కార్యక్రమాన్ని చిత్రీకరించారు. దీన్ని గుర్తించిన వెంటనే పోలీసులు అప్రమత్తం అయ్యారు. డ్రోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఆ మహిళా యూట్యూబర్‌ను అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. యూట్యూబ్ ఛానల్ కోసం వీడియోలు చిత్రీకరించినట్లు ఆ మహిళా ఆపరేటర్ అంగీకరించారు. ఆ డ్రోన్‌ను సీజ్ చేశామని అదనపు ఎస్పీ వెల్లడించారు.

# ఇప్పటికి దీనితో సరిపెట్టుకోండి: ఫ్రీ బస్సు ప్రయాణం తరువాత చూద్దాం



అమరావతి : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం..అన్నా క్యాంటీన్లను ప్రారంభించింది. కృష్ణా జిల్లా గుడివాడలో కొద్దిసేపటి కిందటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆయన భార్య నారా భువనేశ్వరి ఈ క్యాంటీన్‌ను ప్రారంభించారు. టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ఏర్పాటయిన తొలి క్యాంటీన్ ఇదే. అందుకే చంద్రబాబే లాంఛనంగా ప్రారంభించడానికి పూనుకున్నారు. అనంతరం స్వయానా వడ్డించారు. గుడివాడ మున్సిపల్ పార్క్ వద్ద ఈ క్యాంటీన్ ఏర్పాటైంది. తెలుగుదేశం పార్టీకి చెందిన స్థానిక ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, పలువురు టీడీపీ నాయకులు ఇందులో పాల్గొన్నారు. తొలిదశలో రాష్ట్రవ్యాప్తంగా 100 అన్నా క్యాంటీన్లను ప్రారంభించాలంటూ చంద్రబాబు ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. ఆ మరుసటి రోజున అంటే ఆగస్టు 16వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 99 అన్న క్యాంటీన్లు ఆరంభం కానున్నాయి. కేంద్రమంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు.. అన్న క్యాంటీన్లను ప్రారంభించనున్నారు. తమ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే దశలవారీగా రాష్ట్రంలో అన్న క్యాంటీన్లను పునరుద్ధరిస్తామంటూ ఎన్నికల సమయంలో చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హామీలను సైతం ఇచ్చిన విషయం తెలిసిందే. వాటి పునరుద్ధరణకు సంబంధించిన ప్రతిపాదనలపై చంద్రబాబు తొలి సంతకం చేశారు కూడా. అన్నా క్యాంటీన్ల కాన్సెప్ట్‌ను తమిళనాడు తొలిసారిగా అమలు చేసింది. దివంగత ముఖ్యమంత్రి జయలలిత దీన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. అయిదు రూపాయలకు ఉదయం టిఫిన్, 10 రూపాయలకు మధ్యాహ్నం, రాత్రి వేళ భోజనాన్ని అందించాలనే ఉద్దేశంతో అమ్మ క్యాంటీన్లు పేరుతో వాటిని ఏర్పాటు చేసింది అప్పట్లో. దీన్ని 2018లో చంద్రబాబు ప్రభుత్వం ఏపీలో అమలు చేసింది. 2019 ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం వల్ల అవి మూతపడ్డాయి. దీన్ని పునరుద్ధరిస్తామని తెలుగుదేశం పార్టీ ఎన్నికల్లో హామీ ఇచ్చింది. దీనికి అనుగుణంగా అన్నా క్యాంటీన్లు రాష్ట్రంలో ఏర్పాటు కానున్నాయి. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయణాన్ని కూడా ఆగస్టు 15వ తేదీన అమలు చేస్తామంటూ గతంలో ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. అది తాత్కాలికంగా వాయిదా పడినట్టే. తెలంగాణలో ఈ పథకం అమలును అధ్యయనం చేయాల్సి ఉందని చంద్రబాబు ఇదివరకే స్పష్టం చేశారు.

# పెరిగిపోతున్న గే డైవోర్స్ జంటలు.. అసలు గే డైవోర్స్ అంటే?



అమరావతి : హిందూ సంప్రదాయంలో వివాహ బంధానికి ఎంతో విలువ ఉంది. భార్యాభర్తలు జీవితాంతం సంతోషంగా కలిసి జీవించాలని వేదమంత్రాల సాక్షిగా పచ్చని పందిరిలో పెళ్లి చేస్తారు. ఎలాంటి కష్టాలు వచ్చిన ఒకరినొకరు అర్థం చేసుకుని సంసార సాగరాన్ని దాటాలని దీవిస్తారు. ఎన్ని అడ్డంకులు వచ్చిన సరే.. జీలకర్ర, బెల్లంలా భాగస్వామితో ఉండాలి. ఆ చిటికెన వేలును మధ్యలో వదిలేయకుండా జీవితాంతం పట్టుకోవాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. కానీ ఈరోజుల్లో వివాహ బంధానికి అసలు విలువ లేకుండా పోతుంది. ప్రేమ లేదా పెద్దల కుదిర్చిన వివాహం అయినా సరే కొద్ది రోజుల తర్వాత విడిపోతున్నారు. సాధారణంగా ఎక్కువమంది పెళ్లయి రెండు, మూడేళ్లు తర్వాత సెట్ కాకపోతే విడాకులు తీసుకోవడం చూస్తున్నాం. కానీ ప్రస్తుతం గో డైవోర్స్ సంఖ్య పెరిగిపోతుందని ఓ అధ్యయనంలో తేలింది. ఇంతకీ గో డైవోర్స్ ఏంటో తెలుసుకోవాలంటే స్టోరీ మొత్తం చదివేయండి. జీవితాంతం సంతోషంగా ఉండాల్సిన వాళ్లు ముప్పై ఏళ్ల తర్వాత వైవాహిక బంధానికి ముగింపు పలుకుతున్నారు. పిల్లలకు పెళ్లి చేసి వాళ్ల బాధ్యతలు తీర్చిన తర్వాత భాగస్వామి నుంచి విడాకులు కోరుకుంటున్నారు. ఇలా 50 నుంచి 60 వయస్సు మధ్య ఉన్న జంటలు ఎక్కువగా విడాకులు తీసుకుంటున్నారు. బాధ్యతలన్నీ తీరిన తర్వాత ముప్పై ఏళ్ల తర్వాత విడాకలు తీసుకున్న వాళ్లనే గో డైవోర్స్ అంటారు. ప్రస్తుతం ఈ రకమైన విడాకులు ఎక్కువయ్యాయని ఓ అధ్యయనం తెలిపింది. గో డైవోర్స్ కావడానికి ముఖ్యకారణం భార్యాభర్తలు సంసార జీవితంలో తృప్తి చెందలేకపోవడమే అని నిపుణులు అంటున్నారు. పెళ్లయిన కొత్తలో ఉన్న ప్రేమ, గౌరవం, నమ్మకం లేకపోవడం కూడా దీనికి ఓ కారణం. ఇద్దరు కలిసి ఉండాలంటే ఒకరు మంచిగా ఉంటే సరిపోదు. ఇద్దరూ ఉండాలి. అప్పుడే ఆ బంధం జీవితాంతం ఉంటుంది. ఇష్టం లేకుండా పెళ్లి చేసుకుంటారు. ఇక కుటుంబ బాధ్యతలు అన్నీ తీరిపోయాయి.. పిల్లలు సెటిల్ అయిపోయారు. పెళ్లిళ్లు అయిపోయాయని.. వాళ్లకు చెప్పాల్సిన పెద్దలే విడాకులు తీసుకుంటున్నారు. గో డైవోర్స్‌కి ముఖ్య కారణం ఇద్దరి మధ్య కమ్యూనికేషన్ లేకపోవడమే. దంపతుల మధ్య ఎన్ని సమస్యలు వచ్చినా ఎప్పటికప్పుడు కలిసి కూర్చొని క్లియర్ చేసుకోవాలి. కానీ చాలామంది గొడవ తర్వాత క్లియర్ చేసుకోకుండా ఉంటారు. దీనివల్ల భాగస్వామిలో ఒకరికైనా సంతోషంగా ఉండరు. గతంలో జరిగిన విషయాలను గుర్తుపెట్టుకుంటూ గొడవలు మొదలవుతాయి. చిన్న గొడవలు కాస్త విడాకుల వరకు వెళ్తాయి. ఈ గొడవులను దాటి అర్థం చేసుకునే వాళ్లు కొందరైతే.. విడాకులు కోరేవాళు కొందరుంటారు. పాతవన్నీ తీసి గొడవ చేస్తుంటారు. ఈ టైప్ మైండ్‌సెట్ దంపతులలో ఒకరికి ఉన్న ప్రాబ్లమే. గొడవులు అనేవి కామన్. గతాన్ని మర్చిపోవాలి. కానీ అలా చేయకుండా ప్రతీసారి పాతవి తీయడం వల్ల గొడవ పెరిగ ఇద్దరి మధ్య మనస్పర్థలు వస్తాయి. ఇలా వచ్చిన వెంటనే సమస్యను పరిష్కరించుకుని అక్కడే వదిలేయాలి. గతాన్ని పట్టుకుని గొడవలు పడటం కంటే వాటిని మర్చిపోతే దాంపత్య జీవితం సంతోషంగా ఉంటుంది.

# టీటీడీ ఛైర్మన్‌గా మాజీ సీజేఐ ఎన్వీ రమణ?



అమరావతి : ప్రముఖ పుణ్యక్షేత్రం తిరుమలలో భక్తుల రద్దీ నెలకొంది. బుధవారం నాడు 72,967 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వారిలో 32,421 మంది తలనీలాలు సమర్పించారు. తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆ ఒక్క రోజే హుండీ ద్వారా 5.26 కోట్ల రూపాయల ఆదాయం తిరుమల తిరుపతి దేవస్థానానికి అందింది.

**తిరుమలలో రద్దీ..:** వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 26 కంపార్టుమెంట్లల్లో భక్తులు వేచి ఉన్నారు. టోకెన్ లేని భక్తులకు శ్రీవారి సర్వ దర్శనానికి 10 నుంచి 12 గంటల సమయం పట్టింది. కంపార్లమెంట్లల్లో ఉన్న భక్తులకు శ్రీవారి సేవకులు అల్పాహారం, మంచినీళ్లు, పాలు పంపిణీ చేశారు. శ్రావణ మాసంలో విశేష పూజలను దృష్టిలో ఉంచుకుని భక్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది.

**చాలాకాలంగా.. :** టీటీడీ ఛైర్మన్ పదవి కొంతకాలంగా ఖాళీగా ఉంటూ వస్తోంది. గతంలో ఛైర్మన్‌గా పని చేసిన మొన్నటి ఎన్నికల అనంతరం రాష్ట్రంలో ప్రభుత్వం మారిన నేపథ్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, తిరుపతి మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి తన పదవికి రాజీనామా చేశారు.

**ఆచితూచి.. :** ఈ పోస్టును భర్తీ చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం కసరత్తు ముమ్మరం చేస్తోంది. అత్యంత కీలకమైన, ప్రతిష్ఠాత్మక పదవి కావడం వల్ల ఛైర్మన్ ఎంపిక విషయంలో ఆచితూచి అడుగులు వేస్తోంది.

**ఒకరని కాదు.. :** ఈ క్రమంలో తొలుత జనసేన సీనియర్ నాయకుడు, ప్రముఖ నటుడు నాగబాబు పేరు వినిపించింది. కూటమి ప్రభుత్వంలో జనసేన పార్టీ భాగస్వామిగా ఉండటం, ఆయన సోదరుడు పవన్ కల్యాణ్ ఉప ముఖ్యమంత్రి హోదాలో కొనసాగుతున్న నేపథ్యంలో నాగబాబుకే ఖాయం కావొచ్చంటూ వార్తలొచ్చాయి. దీన్ని ఆయన తోసిపుచ్చారు.

**ఎన్వీ రమణ పేరు.. :** ఆ తరువాత ఓ తెలుగు న్యూస్ ఛానల్ ఛైర్మన్ బీఆర్ నాయుడు పేరు తెర మీదికి వచ్చింది. దాదాపుగా ఆయనకే టీటీడీ ఛైర్మన్ పదవి ఖరారైందనే ప్రచారం కొద్దిరోజుల కిందట విస్తృతంగా సాగింది. ఇప్పుడు తాజాగా మరో పేరు ప్రచారంలోకి వచ్చింది. సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ పేరు చక్కర్లు కొడుతోంది.

**చంద్రబాబు ప్రాధాన్యత.. :** బీఆర్ నాయుడు, ఎన్వీ రమణ.. ప్రస్తుతం వీరిద్దరి పేర్లే షార్ట్ లిస్ట్ అయినట్లు తెలుస్తోంది. ఈ ఇద్దరిలో ఒకరిని చంద్రబాబు టీటీడీ ఛైర్మన్ పదవి కోసం ఎంపిక చేస్తారని అంటున్నారు. చంద్రబాబు తన తొలి ప్రాధాన్యతను మాజీ సీజేఐ ఎన్వీ రమణకే ఇస్తోన్నారని, ఆయన నియామకం వైపే మొగ్గు చూపుతున్నారని సమాచారం.

**పులివర్తి నాని భార్య.. :** చంద్రగిరికి చెందిన తెలుగుదేశం పార్టీ శాసన సభ్యుడు పులివర్తి నాని భార్య సుధారెడ్డి.. మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా అపాయింట్ అవ్వొచ్చని చెబుతున్నారు. మొన్నటి ఎన్నికల్లో చంద్రగిరి నుంచి పులివర్తి నాని ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. వైఎస్ఆర్సీపీ అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆయన ఓడించారు.

# చంద్రబాబు, ఇతర పాలక నేతలపై కేసుల్ని సిబిఐకి ఇవ్వాలి



అమరావతి : సిఎం చంద్రబాబు, మంత్రులు నారా లోకేష్, పొంగూరు నారాయణ, కింజరాపు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, వ్యాపార వేత్తలు లింగమనేని రమేష్, వేమూరు హరికృష్ణ ఇతర కంపెనీలపై ఉన్న కేసుల్ని సిబిఐ, ఇడికి అప్పగించాలంటూ దాఖలైన పిల్‌ను బుధవారం హైకోర్టు విచారణ జరిపింది. కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులైన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, హోంశాఖ ముఖ్య కార్యదర్శికి నోటీసులు జారీ చేసింది. విచారణను సెప్టెంబరు 11కి వాయిదా వేస్తూ చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన డివిజన్ బెంచ్ ఆదేశించింది. స్కిల్ డెవలప్‌మెంట్ స్కాం, మద్యం స్కాం, ఎపి ఫైబర్ నెట్ స్కాం, అసైన్డ్ భూముల స్కాం, ఇసుక మాఫియా, ఇన్నర్ రింగ్ అలైన్మెంట్లో అక్రమాలు వంటి కేసులు వారిపై ఉన్నాయని, వాళ్లే అధికారంలో ఉన్నందున ఈ వ్యవహారంపై సిబిఐ, ఇడి దర్యాప్తునకు ఆదేశించాలంటూ సీనియర్ జర్నలిస్టు, స్వర్ణాంధ్ర పత్రిక ఎడిటర్ కొట్టి బాలగంగాధర తిలక్ పిల్ వేశారు.

**వల్లభనేని వంశీకి తాత్కాలిక ఊరట**

గన్నవరం టిడిపి ఆఫీసుపై దాడి కేసులో ఈ నెల 20 వరకు మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీపై ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోరాదని పోలీసులకు హైకోర్టు ఆదేశించింది. విచారణను ఈ నెల 20కు వాయిదా వేస్తూ జస్టిస్ విఆర్ కృపాసాగర్ ఉత్తర్వులు జారీ చేశారు. 2023లో టిడిపి ఆఫీసుపై దాడి జరిగిందంటూ గతేడాది ఫిబ్రవరి 22న నమోదైన కేసులో 71వ నిందితుడిగా ఉన్న వంశీ ముందస్తు బెయిల్ ఇవ్వాలని హైకోర్టులో పిటిషన్ వేశారు. ఏడాదిన్నర కాలం తర్వాత నిందితుడిగా చేర్చడం అన్యాయమని పిటిషనరు వాదించారు.

**మరో బెంచ్‌కు పిన్నెల్లి పిటిషన్లు**

రెంటచింతల, కారంపూడి పోలీసులు నమోదు చేసిన కేసుల్లో తనకు బెయిల్ మంజూరు చేయాలంటూ మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి వేసిన పిటిషన్‌ను మరో బెంచ్‌కు నివేదించాలని జస్టిస్ విఆర్ కృపాసాగర్ హైకోర్టు రిజిస్ట్రీని ఆదేశించారు. పోలింగ్ రోజున పాల్వాయి గేటు పోలింగ్ కేంద్రంలో ఇవిఎం ధ్వంసం, అడ్డువచ్చిన టిడిపి ఏజెంట్ శేషగిరిరావుపై దాడి, కారంపూడిలో సిఐ నారాయణస్వామిపై దాడి వంటి హత్యాయత్నం కేసులో జైల్లో ఉన్న పిన్నెల్లి బెయిల్ మంజూరు చేయాలనే పిటిషన్లను తగిన బెంచ్ ముందు ఉంచాలని రిజిస్ట్రీని న్యాయమూర్తి ఆదేశించారు.

**పెద్దిరెడ్డి ఎన్నికపై కేసులో నోటీసులు**

ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎన్నిక చెల్లదంటూ దాఖలైన ఎలక్షన్ పిటిషన్‌లో ప్రతివాదులకు హైకోర్టు నోటీసులిచ్చింది. పెద్దిరెడ్డి, టిడిపి అభ్యర్థి చల్లా బాబుతోపాటు ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు, ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా ఎన్నికల అధికారి తదితరులకు నోటీసులిచ్చింది. విచారణను వచ్చేనెల 9కి వాయిదా వేస్తున్నట్లు జస్టిస్ ఊటుకూరు శ్రీనివాస్ బుధవారం ప్రకటించారు. పెద్దిరెడ్డి ఎన్నికల అఫిడవిట్లో భార్య పేరిట ఉన్న 142 ఆస్తుల వివరాలను పేర్కొనలేదంటూ భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షులు బి రామచంద్ర యాదవ్ పిటిషన్ వేశారు.

**టిడిపి ఆఫీసుపై దాడి కేసు విచారణ వాయిదా**

టిడిపి ప్రధాన కార్యాలయంలపై దాడి చేశారంటూ వైసిపి నేతలపై పోలీసులు నమోదు చేసిన కేసు విచారణ ఈ నెల 21కి వాయిదా పడింది. బుధవారం పోలీసుల వాదనలు ముగిశాయి. పిటిషనర్ల రిప్లరు ఆర్గిమెంట్స్ 21న వింటామని జస్టిస్ విఆర్ కృపాసాగర్ ఉత్తర్వులు జారీ చేశారు. టిడిపి ప్రధాన కార్యాలయంపై దాడికి సంబంధించి నమోదైన కేసుల్లో తమకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని వైసిపి ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, తలశిల రఘురాం, మాజీ ఎంపి నందిగం సురేష్, విజయవాడ నేత దేవినేని అవినాష్ ఇతరులు వేసిన పిటిషన్లపై విచారణ వాయిదా పడింది.

రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# హైదరాబాద్ లోని పలు రెస్టారెంట్లలో ఆందోళనకర పరిస్థితులు..!

హైదరాబాద్ : హైదరాబాద్ లోని రెస్టారెంట్లు, హాస్టళ్లు, హోటళ్లలో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేస్తున్నారు. నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నారు. హైదరాబాద్ లోనే తెలంగాణలో చాలా ప్రాంతాల్లో తనిఖీలు చేపడుతున్నారు. మంగళవారం, బుధవారం కూడా పలు రెస్టారెంట్లలో తనిఖీలు చేపట్టారు ఫుడ్ సేఫ్టీ అధికారులు. ఫుడ్ సేఫ్టీ అధికారలు ఆగస్ట్ 12న బేగంపేటలోని 5 స్టార్ రెస్టారెంట్ లో తనిఖీలు చేపట్టారు. పలు అంశాలను గమనించారు. గడువు ముగిసిన ఆహార పదార్థాలు, సువాసన కోసం అసురక్షిత కెమికల్స్ వాడుతున్నట్లు గుర్తించారు. ప్యాంట్రీలో పాడైపోయిన కూరగాయలను చూసిన అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్రెయిన్లు సక్రమంగా శుభ్రం చేయకపోవడంతో నీరు నిలిచిపోవడంతో రెస్టారెంట్ల యాజమాన్యాన్ని ప్రశ్నించారు. వంటగదిలో బొద్దింకలు తిరుగుతున్నట్లు కనిపించింది. బ్రెడ్ తయారు చేసి కోల్డ్ స్టోరేజీలో ఉంచగా ఎలాంటి కవర్ లేకుండా కనిపించిందని అధికారులు తెలిపారు. 5-నక్షత్రాల హైదరాబాద్ రెస్టారెంట్ వారి %=ా% ప్లాంట్ కోసం నీటి విశ్లేషణ నివేదికలను అందించడంలో విఫలమైయ్యాయని పేర్కొన్నారు. బేగంపేటలో కొత్త ఊర్వశి బార్ అండ్ రెస్టారెంట్ లో సింథటిక్ ఫుడ్ కలర్స్ వాడకంతో సహా వివిధ అపరిశుభ్రమైన పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేశారు. బార్ అండ్ రెస్టారెంట్ టగదిలో పురుగులను నిరోధించే వలలు లేవని చెప్పారు. బొద్దింకలు ఎక్కువగా ఉన్నట్లు చెప్పారు. రెస్టారెంట్ ప్రాంగణంలో %ఖీూూా×% లైసెన్స్ కాపీని ప్రదర్శించలేదని గుర్తించారు. అయితే ఫుడ్ హ్యాండ్లర్ల మెడికల్ ఫిట్‌నెస్, పెస్ట్ కంట్రోల్ సర్టిఫికేట్‌లను కూడా నిర్వాహకులు నిర్వహించలేదని తెలుస్తోంది. హైదరాబాద్ బౌల్ ఓ చైనాలోని ప్రముఖ చైనీస్ రెస్టారెంట్ కూడా అనేక పరిశుభ్రత నియమాలను ఉల్లంఘిస్తున్నట్లు గుర్తించారు. నిల్వ చేసే ప్రదేశంలో ఎలుకల మలం కనిపించిందని పేర్కొన్నారు. కిచెన్ ఫ్లోరింగ్ అతుక్కొని, శుభ్రపరిచే ప్రదేశానికి సమీపంలో నీరు నిలిచిపోయింది. రిఫ్రిజిరేటర్ లోపల ఉంచిన ఆహార పదార్థాలు సరిగా లేనట్లు గుర్తించారు. హైదరాబాద్ అధికారులు తనిఖీ చేసిన సమయంలో ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ కాపీని అందించడంలో, ప్రదర్శించడంలో కూడా రెస్టారెంట్ యాజమాన్యం విఫలమైంది.

# ఏపీ క్యాడర్ ఐపీఎస్‌ను ఏరికోరి ఎన్నుకున్న కేంద్రం: డేంజరస్ టాస్క్ అప్పగింత




న్యూఢిల్లీ : ఆర్టికల్ 370 రద్దు, ప్రత్యేక రాష్ట్ర హోదా తొలగింపు తరువాత కేంద్ర పాలిత ప్రాంతంగా ఆవిర్భవించిన జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలను ఎదుర్కొనడానికి సమాయత్తమౌతోంది. దీనికి సంబంధించిన ఏర్పాట్లన్నింటినీ కేంద్ర ఎన్నికల కమిషన్ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తోంది. ఈ ఏడాది చివర్లో మహారాష్ట్ర, హర్యానా, జార?ండ్ అసెంబ్లీలకు ఎన్నికలు జరుగనున్న విషయం తెలిసిందే. మహారాష్ట్ర, హర్యానాల్లో ఎన్డీఏ సంకీర్ణ కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది. జార?ండ్‌లో ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ సారథ్యంలో జార?ండ్ ముక్తి మోర్చా- కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైంది. జమ్మూ కాశ్మీర్‌లో రాష్ట్రపతి పాలన అమలులో ఉంది. మనోజ్ సిన్హా లెఫ్టినెంట్ గవర్నర్‌గా వ్యవహరిస్తోన్నారు. ఆయా రాష్ట్రాల్లో ఈ ఏడాది చివర్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ప్రత్యేకించి- జమ్మూ కాశ్మీర్ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. మొన్నటి లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి మిశ్రమ ఫలితాలు ఎదురయ్యాయి. అయిదు లోక్‌సభ నియోజకవర్గాల్లో బీజేపీ, నేషనల్ కాన్ఫరెన్స్ రెండు చొప్పున సీట్లల్లో విజయం సాధించాయి. ఒక స్థానంలో స్వతంత్ర అభ్యర్థి గెలిచారు. దీనితో అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించడంపై దృష్టి సారించింది బీజేపీ. అదే సమయంలో ఉగ్రవాదుల కదలికలు భారీగా ఉన్నందున ఈ ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించడానికీ ప్రాధాన్యత ఇస్తోంది. ఒక్క అవాంఛనీయ సంఘటన కూడా చోటు చేసుకోకుండా ఈ ఎన్నికలను నిర్వహించడం ద్వారా ఆ రాష్ట్రం నుంచి ఉగ్రవాదులను సమూలంగా నిర్మూలించగలిగామనే సందేశాన్ని ఇవ్వాలనే పట్టుదలతో ఉంది. ఈ క్రమంలో- ఏపీకి చెందిన 1992 బ్యాచ్ ఐపీఎస్ అధికారి నళిన్ ప్రభాత్‌ను జమ్మూ కాశ్మీర్ కొత్త పోలీస్ డైరెక్టర్ జనరల్‌గా నియమితులు అయ్యారు. ఈ మేరకు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ప్రత్యేక డీజీపీగా ఆయన అపాయింట్ అయ్యారు. సెప్టెంబర్ 30వ తేదీ వరకు స్పెషల్ డీజీపీగా కొనసాగుతారు. అక్టోబర్ 1వ తేదీ నుంచి పూర్తిస్థాయి డీజీపీగా బాధ్యతలను స్వీకరిస్తారు. జమ్మూ కాశ్మీర్ డీజీపీగా నళిన్ ప్రభాత్‌ను అపాయింట్ చేయడం కోసం ఏకంగా ఆయన క్యాడర్‌నే మార్చివేసింది కేంద్ర ప్రభుత్వం. ఏపీ క్యాడర్‌లో ఉన్న ఆయనను అరుణాచల్ ప్రదేశ్- గోవా- మిజోరం- యూనియన్ టెరిటరీ (ఏజీయూఎంటీ)కి బదిలీ చేసింది. ప్రస్తుతం నళిన్ ప్రభాత్.. కేంద్ర సర్వీసుల్లో ఉన్నారు. నేషనల్ సెక్యూరిటీ గార్డ్ డైరెక్టర్ జనరల్‌గా వ్యవహరిస్తోన్నారు.

# ఎర్రచందనం అని వదిలేస్తామని అనుకోవద్దు, అంతు చూస్తాం, పవన్ కళ్యాణ్ వార్నింగ్



అమరావతి : స్వాతంత్ర దినోత్సవం వేడుకల సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కాకినాడలో సంచలన వ్యాఖ్యలు చేశారు ఏడుకొండలస్వామి కొలువు తీరిన తిరుమలగిరుల సమీపంలోని శేషాచలం అడవుల్లో ఎర్రచందనం స్మగ్లర్లు ఎక్కువ అయ్యారని, వారి ఆగడాలకు త్వరలో చెక్ పెడుతామని ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చెప్పారు. శేషాచలం అడవుల్లో ఎర్రచందనం కొట్టేస్తున్నారని, ఆ ఎర్రచందనం కర్ణాటకలో అమ్మేస్తున్నారని ఉ పముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. శేషాచలం అడవుల్లో ఎర్రచందనాన్ని దోచుకుంటున్న స్మగ్లర్లను ఎవరినీ వదిలిపెట్టమని, చట్టపరంగా అందరి మీద కఠిన చర్యలు తీసుకుంటామని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హెచ్చరించారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ లో ప్రజా సంపదను దోచుకున్న అందరి మీద చట్టపరంగా చర్యలు తీసుకుంటామని పవన్ కళ్యాణ్ అన్నారు. శేషాచలం అడవుల్లో ఎర్రచందనం స్మగ్లర్లను అడ్డుకోవడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని పవన్ కళ్యాణ్ అన్నారు. ఇతర రాష్ట్రాల నుండి కూలీలను తీసుకువచ్చి శేషాచలం అడవుల్లో ఎర్రచందనం కొట్టిస్తున్నారని తమకు సమాచారం ఉ ందని ఇటీవల పవన్ కళ్యాణ్ చెప్పిన విషయం తెలిసిందే. తిరుపతి పరిసర ప్రాంతాల్లోని శేషాచలం అడవుల్లో స్పెషల్ ఫోర్స్ పోలీసులు, అటవీ శాఖ ఉద్యోగులతో ప్రత్యేకంగా నిఘా ఉంచినట్లు తెలిసింది. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కొందరు వైసీపీ నాయకులను ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేశారని సమాచారం. అయితే ఎవరి పేర్లు ప్రస్తావించకుండా శేషాచలం ఎర్రచందనం స్మగర్లల గురించి పవన్ కళ్యాణ్ మాట్లాడడంతో ఇంతకాలం ఎర్రచందనం స్మగ్లింగ్ చేసిన కొందరికి దడ మొదలైందని తెలిసింది. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎర్రచందనం స్మగ్లింగ్ గురించి పదేపదే ప్రస్తావిస్తూనే ఉన్నారు. శేషాచలం అడవుల్లో ఎర్రచందనాన్ని వైసీపీకి చెందిన కొందరు నాయకులు స్మగ్లింగ్ చేశారని తిరుపతికి చెందిన టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పదేపదే ఆరోపణలు చేసిన విషయం కూడా తెలిసింది. అయితే ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలతో శేషాచలం అడవుల్లో స్మగ్లర్లు అడ్డుకోవడానికి ప్రత్యేక ప్రత్యేక బృందం రంగంలోకి దిగుతోందని తెలిసింది. తిరుపతి పరిసర ప్రాంతాల్లోని కొన్ని గ్రామాల్లో నివాసం ఉంటున్న వారి సహకారంతో ఎర్రచందనం స్మగ్లర్లు లింక్ పెట్టుకున్నారని ఆరోపణలు ఉన్నాయి.

# బీఆర్ఎస్ రాష్ట్రాని ఆగం చేసిందన్న సీఎం రేవంత్ రెడ్డి..




హైదరాబాద్ : గత బీఆర్ఎస్ ప్రభుత్వం అధిక వడ్డీలకు రుణాలు తీసుకొచ్చి ప్రజల నెత్తిన భారీ భారాన్ని మోపిందని సీఎ రేవంత్ రెడ్డి అన్నారు. ఆయన గోల్కొండో జాతీయ జెండాను ఆవిష్కరించిన సందర్భంగా రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. అధిక వడ్డీకి రుణాలు తీసుకొచ్చి ప్రజల నెత్తిన భారం మోపలేమని చెప్పారు. రాష్ట్ర అప్పులను ఒక విధానంలో పెట్టేందుకు ప్రభుత్వం ఇప్పటికే ప్రయత్నాలు ప్రారంభించిందన్నారు. ఈ విషయంలో ఇటీవల అమెరికా పర్యటన సందర్భంగా తను ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడితో సమావేశమయ్యాయని సీఎం తెలిపారు. ప్రపంచ బ్యాంకు ప్రతినిధులతో చర్చలు రాష్ట్ర అభివృద్ధికి తక్కువ వడ్డీ రేటుతో ఆర్థిక సహాయాన్ని చేయడానికి సిద్ధంగా ఉన్నాయని సీఎం పేర్కొన్నారు. అధిక వడ్డీ రేట్లతో నిధులు రుణాలు తీసుకోవడం, ప్రజలపై భారీ భారం పడటం వంటి తప్పులను తమ ప్రభుత్వం చేయదన్నారు. తెలంగాణ ఏర్పడే సమయంలో మొత్తం రాష్ట్ర అప్పు రూ .75,577 కోట్లుగా ఉండేదని.. ఇది గత ఏడాది డిసెంబర్‌లో రూ .7 లక్షల కోట్లకు పెరిగిందన్నారు. ప్రభుత్వం రాష్ట్ర ఆర్థికంపై శ్వేతపత్రాన్ని విడుదల చేసిందని గుర్తు చేశారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించడానికి కూడా తాము కట్టుబడి ఉన్నామని పేర్కొంది. గత ఏడాది డిసెంబర్‌లో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పుడు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ శిథిలావస్థలో ఉందన్నారు. ఆర్థిక అడ్డంకులను ఎదుర్కొంటున్నప్పటికీ ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడానికి ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోందన్నారు. మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, లాల్ బహదూర్ శాస్త్రి, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, పి వి నరసింహారావు దేశ అభివృద్ధికి కృషి చేశారని చెప్పారు. కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. గత 10 సంవత్సరాలుగా తెలంగాణను కోల్పోయిన స్వేచ్ఛను పునరుద్ధరించడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉ ందని పేర్కొన్నారు. ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం, పేదలకు రూ .10 లక్షల ఆరోగ్య శ్రీ హెల్త్ స్కీమ్, వంట గ్యాస్ సిలిండర్‌ను రూ .500 కు, పేదలకు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్, ఇందిరామ్మ హౌసింగ్ స్కీమ్, రైతు రుణ మాఫీ పథకాలు అమలు చేసినట్లు తెలిపారు. పంట భీమా పథకాన్ని అమలు చేయడానికి ఫసల్ బీమా యోజన పథకంలో చేరాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.

# మోడీని ప్రశ్నించే గొంతు ఇప్పుడెందు లేవదు.. "కోల్‌కతా వైద్యురాలి" ఘటనపై ఇండియా కూటమి మౌనం..



న్యూఢిల్లీ : కోల్‌కతా వైద్యురాలి అత్యాచారం, హత్య ఘటన యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. అత్యంత పాశవికంగా 31 ఏళ్ల మహిళా వైద్యురాలిపై అత్యాచారం జరిగింది. నైట్ డ్యూటీ సమయంలో ఆమెపై ఈ దారుణం జరిగింది. ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ, ఆస్పత్రి సెమినార్ హాలులో శుక్రవారం ఉదయం ఆమె మృతదేహం లభ్యమైంది. ఈ ఘటనపై దేశవ్యాప్తంగా మెడికోలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిందితులకు కఠినంగా శిక్ష పడాలని డిమాండ్ చేస్తున్నారు. ఇండియా కూటమిలోని ఇతర పార్టీలు నేతలు కూడా కోల్‌కతా వైద్యురాలి ఘటనపై పెద్దగా స్పందించడం లేవు. ఇండియా కూటమిలో తృణమూల్ కాంగ్రెస్ భాగస్వామిగా ఉ ండటమే ఇందుకు కారణమని బీజేపీ విమర్శలు గుప్పిస్తోంది. ఘటన జరిగిన నాలుగైదు రోజుల తర్వాత నిన్న కాంగ్రెస్ నేత ప్రియాంకాగా గాంధీ, చర్యలు తీసుకోవాలని మమతా బెనర్జీని కోరారు. ఈ రోజు స్పందించిన రాహుల్ గాంధీ.. " బాధితురాలికి న్యాయం చేయడానికి బదులు నిందితులను రక్షిస్తున్నారు" అంటూ సుతిమెత్తగా విమర్శలు చేశారు. అయితే, ఈ వ్యవహారం ఇండియా కూటమి నేతలు ఎందుకు స్పందించడం లేదని బీజేపీ ప్రశ్నిస్తోంది. అవినీతిపరులు, రేపిస్టులను మాత్రమే రక్షించే కూటమి "ఇండియా కూటమి" అని, ఇది మహిళా వ్యతిరేక కూటమని, పశ్చిమ బెంగాల్ లో మహిళా ముఖ్యమంత్రి ఉన్నప్పటికి న్యాయం జరగడం లేదని బీజేపీ ఎంపీ బన్సూరి స్వరాజ్ ఆరోపించారు. ఉత్తర్ ప్రదేశ్‌లో సమాజ్‌వాదీ పార్టీ(ఎస్పీ) నేత 15 ఏళ్ల బాలికపై అఘాయిత్యానికి పాల్పడితే ఆ పార్టీలు మాట్లాడటం లేదని విమర్శించారు. బెంగాల్, ఉత్తర్ ప్రదేశ్ విషయంలో మాత్రం ఆ పార్టీలు మౌనం వహిస్తున్నాయని మండిపడ్డారు. ఇదిలా ఉంటే, బీజేపీ, ఎన్డీయే కూటమిని పలు అంశాల్లో విమర్శించే టీఎంసీ ఎంపీ మహువా మొయిత్రా ఈ ఘటనపై ప్రశ్నించినందుకు ఏకంగా ఓ జర్నలిస్టునే బ్లాక్ చేసింది. కోల్‌కతా రేప్ ఘటనపై టీఎంసీ నేతల్ని విమర్శిస్తూ ఒక పోస్టులో జర్నలిస్ట్ అజిత్ అంజుమ్ మహువా మొయిత్రాను బుధవారం ట్యాగ్ చేశారు. " బెంగాల్ డాక్టర్‌పై జరిగి క్రూరత్వానికి సంబంధించిన ప్రశ్నతో నేను మహువా మొయిత్రాను ట్యాగ్ చేసినప్పుడు, ఆమె నన్ను బ్లాక్ చేసింది. వాహ్, మేడమ్, వాహ్! మీరు ప్రతిరోజూ మోడీ ప్రభుత్వాన్ని పదునైన విమర్శలతో ప్రశ్నిస్తున్నారు, కానీ నేను మీ స్వంత ప్రభుత్వం గురించి ఒక్క ప్రశ్న అడిగిన వెంటనే మీరు నన్ను బ్లాక్ చేసారు. మీరు ఒక్క ప్రశ్న కూడా హ్యాండిల్ చేయలేదా?" అంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బెంగాల్ ఘటనపై స్పందించని మీరు, రేపు యూపీ, బీహార్ లేదా ఇతర రాష్ట్రాల్లో జరిగే అత్యాచార ఘటనపై వ్యాఖ్యానించే హక్కు లేదు అని ఆయన అన్నారు. కోల్‌కతాలో ట్రైనీ డాక్టర్‌పై జరిగిన అత్యాచారం, హత్య "మమతా బెనర్జీ, టీఎంసీ ప్రభుత్వ పర్యవేక్షణలో జరిగిన భయంకరమైన సంఘటన నిర్భయ పార్ట్ 2 కంటే తక్కువ కాదు" అని బీజేపీ ఆరోపించింది. జర్నలిస్టును బ్లాక్ చేయడంపై మహువా మొయిత్రా నెటిజన్ల నుంచి విమర్శలు ఎదుర్కొంటున్నారు. "ప్రతిపక్ష నేతల గొంతులను అడ్డుకున్నందుకు లోక్‌సభలో ఓం బిర్లాను నిరంతరం లక్ష్యంగా చేసుకునే మహువా మొయిత్రా, బెంగాల్ భయానకత గురించి ఆమె ప్రశ్నలను అడిగితే ఎక్స్‌లో ప్రజల్ని బ్లాక్ చేస్తుంది" అని ఓ నెటిజన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# 'ఉచిత పథకాలన్నీ నిలిపివేస్తాం' - మహారాష్ట్రకు సుప్రీం హెచ్చరిక



దిల్లీ: ఓ భూవివాదానికి సంబంధించి పరిహారం కల్పించే అంశంలో మహారాష్ట్ర ప్రభుత్వ తీరుపై భారత సర్వోన్నత న్యాయస్థానం మరోసారి తీవ్ర స్థాయిలో మండిపడింది. ఉచిత పథకాల పేరుతో వృథా చేసేందుకు భారీ నగదు ఉంటుంది కానీ, ఆక్రమంగా భూమిని కోల్పోయిన ప్రైవేటు వ్యక్తికి పరిహారం ఇవ్వడానికి ఉండవంటూ వ్యాఖ్యానించింది. ఈ కేసులో మహారాష్ట్ర ప్రభుత్వ వైఖరి తగిన విధంగా లేదని ఆక్షేపించిన న్యాయస్థానం.. బాధితులకు పరిహారం చెల్లించేంత వరకూ ఉచిత పథకాలన్నీ నిలిపివేస్తామని హెచ్చరించింది. మహారాష్ట్రలో ఆరు దశాబ్దాల క్రితం ఆక్రమణకు గురైన ఓ భూవివాదంపై సుప్రీం కోర్టులోని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. మంగళవారంతోపాటు బుధవారమూ వాదనలు కొనసాగాయి. ఈ క్రమంలో రూ. 317కోట్ల పరిహారాన్ని ప్రభుత్వం చెల్లించాలని పిటిషన్‌దారు వాదించగా.. రూ. 37కోట్లు మాత్రమే చెల్లించేందుకు ప్రభుత్వం ముందుకొచ్చింది. దీనిపై సుప్రీం ధర్మాసనం స్పందిస్తూ.. "ప్రభుత్వ ఖజానా నుంచి ఉచితాల కోసం వృథా చేసేందుకు రూ.వేల కోట్ల ఉంటాయి. కానీ, చట్టప్రకారం కాకుండా అక్రమంగా లాక్కున్న భూమికి పరిహారం ఇచ్చేందుకు డబ్బులు ఉండవు" అని వ్యాఖ్యానించింది. రాష్ట్ర ప్రభుత్వం చర్యలు ఆశించిన మేరకు లేవన్న సుప్రీం ధర్మాసనం.. ఇటువంటి విషయాల్లో నిర్ణయం తీసుకోవాలనుకుంటే ప్రభుత్వానికి 24గంటలు సరిపోతుందని అభిప్రాయపడింది. అయినప్పటికీ సహేతుకమైన పరహారం కోసం ప్రభుత్వానికి మూడు వారాల గడువు ఇస్తున్నామని పేర్కొంటూ.. ఆగస్టు 28కి విచారణ వాయిదా వేసింది. ఆ తేదీలోగా ప్రభుత్వం సరైన ప్రతిపాదనతో రాకుంటే, తగువిధంగా ఆదేశాలు ఇస్తామని హెచ్చరించింది.

# అయోధ్య బాలరాముడి శిల్పికి షాక్.. వీసా నిరాకరించిన అమెరికా



బెంగళూరు: అయోధ్యలోని రామ మందిరంలో ప్రతిష్టించిన బాలరాముడి విగ్రహాన్ని చెక్కిన ప్రముఖ శిల్పి అరుణ్ యోగిరాజ్‌కు చేదు అనుభవం ఎదురైంది. కుటుంబంతో కలిసి అమెరికా సందర్శన కోసం దరఖాస్తు చేసిన వీసాను ఆ దేశం నిరాకరించింది. వర్జీనియాలోని రిచ్‌మండ్‌లో ఆగస్ట్ 30 నుంచి సెప్టెంబర్ 1 వరకు ప్రపంచ కన్నడ కాన్ఫరెన్స్ 2024 ఈవెంట్ జరుగనున్నది. అసోసియేషన్ ఆఫ్ కన్నడ కూటాస్ ఆఫ్ అమెరికా దీనిని నిర్వహిస్తున్నది. కర్ణాటకకు చెందిన ప్రసిద్ధ శిల్పి అరుణ్ యోగిరాజ్‌ను ఈ సదస్సుకు ఆహ్వానించారు. కాగా, కుటుంబ సభ్యులతో కలిసి ప్రపంచ కన్నడ కాన్ఫరెన్స్‌లో పాల్గొనేందుకు అమెరికా వీసా కోసం రెండు నెలల కిందట అరుణ్ యోగిరాజ్ దరఖాస్తు చేశారు. అయితే ఆయన వీసాను తిరస్కరించినట్లు ఆగస్ట్ 10న అమెరికా రాయబార కార్యాలయం పేర్కొంది. వీసా నిరాకరణకు ఎలాంటి కారణాలను వెల్లడించలేదు. మరోవైపు వీసా తిరస్కరణ విషయం తెలుసుకున్న అరుణ్ యోగిరాజ్, అతడి కుటుంబ సభ్యులు షాక్ అయ్యారు. అలాగే రిచ్‌మండ్‌లో జరుగనున్న ప్రపంచ కన్నడ కాన్ఫరెన్స్‌లో పాల్గొనే అవకాశం లేకపోవడంపై నిరాశ చెందారు.

# అన్న క్యాంటీన్లకు ప్రజలు విరాళాలివ్వాలి




అమరావతి : దివంగత ఎన్టీఆర్ అడుగుజాడల్లో తమ ప్రభుత్వం పయనిస్తోందని సీఎం చంద్రబాబు చెప్పారు. 'మాది పేదల ప్రభుత్వం. ఆర్థిక కష్టాలున్నప్పటికీ సామాజిక పింఛన్లు పెంచి అందిస్తున్నాం. పేదల ఆకలి తీర్చేందుకు నేటి నుంచి 100 అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తున్నాం. ఈ కార్యక్రమానికి విరాళాలు ఇచ్చి ప్రజలు భాగస్వాములు కావాలి. పుట్టినరోజు, పెళ్లి రోజు, శుభకార్యాల రోజున విరాళాలు ఇస్తే మీ పేరున భోజనం పెడతాం' అని తెలిపారు. గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న అనంతరం గుడివాడలో తొలి అన్న క్యాంటీన్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారు. కాకినాడలో ఎన్టీఆర్ అన్న క్యాంటీన్‌ను ఉపముఖ్యమంత్రి కే పవన్ కళ్యాణ్ ప్రారంభించారు. పవన్ మాట్లాడుతూ, "ఇది ఒక గొప్ప కారణం. ఇకపై ఎవరూ ఆకలితో ఉదయం పనికి లేదా సాయంత్రం ఇంటికి వెళ్లరు.' అని అన్నారు. గతంలో 2014 నుంచి 2019 వరకు టీడీపీ హయాంలో ఏర్పాటైన చోట్లే టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావు పేరుతో పలు అన్న క్యాంటీన్లు పునఃప్రారంభించబడుతున్నాయి. అలాగే కొత్త క్యాంటీన్లను ప్రారంభించేందుకు అనువైన ప్రదేశాలను అన్వేషిస్తున్నారు. అన్న క్యాంటీన్లకు హరే కృష్ణ ఫౌండేషన్ ఆహారాన్ని సరఫరా చేస్తుంది. ప్రతి రోజు మెనూ భిన్నంగా ఉంటుంది, అల్పాహారంలో ఇడ్లీ, ఉప్మా, పొంగల్, చట్నీ, సాంబార్ , కారం పొడి వంటివి ఉంటాయి. లంచ్ , డిన్నర్ కోసం, వైట్ రైస్, కూర, సాంబార్, చట్నీ, పెరుగు కేవలం 5 రూపాయలకే వడ్డిస్తారు. గత టీడీపీ ప్రభుత్వం అన్నా క్యాంటీన్ల ద్వారా 4.60 కోట్ల మందికి ఆహారాన్ని సరఫరా చేసింది. అయితే 2019లో అధికారంలోకి వచ్చిన వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం క్యాంటీన్లన్నింటినీ మూసివేసింది. కాగా, ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున అన్న క్యాంటీన్లకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి కోటి రూపాయల విరాళం అందించారు. బుధవారం ఉండవల్లిలోని సీఎం నివాసంలో పురపాలక శాఖ మంత్రి పి. నారాయణకు ఆమె కోటి రూపాయల చెక్కును అందజేశారు. నిరుపేదలకు భోజనం, గూడు, బట్టలు అన్న ఎన్టీఆర్ నినాదాన్ని ఆమె గుర్తు చేసుకున్నారు. 5 రూపాయలకే భోజనం వడ్డించడం వల్ల నిరుపేదలకు, దినసరి కూలీలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. పేదల సంక్షేమంపై దృష్టి సారించిన ఎన్డీయే ప్రభుత్వానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ప్రత్యేక కార్పస్ ఫండ్‌తో అన్న క్యాంటీన్ల నిర్వహణ కోసం అన్న క్యాంటీన్ల ఛారిటబుల్ ట్రస్ట్‌ను ఏర్పాటు చేసినట్లు మంత్రి నారాయణ తెలిపారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# Captain Anshuman Singh's Widow 'Planning To Flee To Australia With Kirti Chakra, Money', Alleges Father



The father of Captain Anshuman Singh, who was awarded Kirti Chakra posthumously, has alleged that his daughter-in-law and widow of Anshuman, Smriti Singh is planning to flee from the country with the gallantry award and the ex gratia money.Speaking to ABP News, Captain Anshuman's father claimed that Smriti duped his son in the name of love. "She didn't love him," he said. On July 7, Smriti and her mother-in-law accepted the second-highest peacetime gallantry award, Kirti Chakra, from President Droupadi Murmu.Following the investiture ceremony, Smriti spoke about her personal life saying her meeting with Captain Anshuman at an engineering college was "love at first sight".Captain Ashuman's father also claimed that Smriti was planning to flee with the gallantry award and ex gratia money to Australia.The allegation comes just days after the martyred soldier's parents claimed that their daughter-in-law took away the gallantry award along with their son's clothes and photo album with her to her home in Punjab's Gurdaspur.Reports in the media had also suggested that Smriti had changed the permanent address listed in her husband's official documents from Lucknow to Gurdaspur ensuring any communication regarding Singh takes place with her.Captain Anshuman's father also called for a change in the 'next of kin' law of the Army. This law determines who would inherit assets and receive medical updates if something happens to a person in service. Similar to the concept of a nominee, the NOK rules determine, who gets the ex gratia as well.When a person joins the Army, their parent's or guardian's names are registered in the NOK. Once married, the spouse's name replaces the parent's name as their next kin.Recently, a derogatory comment by a social media user against Smriti Singh sparked outrage with the National Commission for Women (NCW) demanding strict action against the individual.

# Man suspicious of wife's actions tracks her with a drone, shocked to discover her affair with boss

Hubei: A man in China was in for a shock after he discovered that his wife was not just having an extramarital affair but that she was having the affair with her boss.Yes, that's right. However, what made headlines is the fact that the man, named Jing, found out about the affair with the help of a drone that he had deployed to track his wife.Chinese man catches cheating wife using a droneJing felt the need to deploy a drone after he noticed that his wife, Wu, had been behaving oddly in the recent past. Reports suggest that Wu, who used to be aware and present before some time, started going out alone more often and used to tell Jing that she was going to meet her parents. However, as it turned out, Jing was not convinced by the idea.The drone that Jing had deployed showed Wu going to a remote mountain area and walking hand in hand with another man. However, Jing was shocked to find out that Wu was having an affair with none other than her boss. The two went inside an old mud house and were seen coming out of it after 20 minutes, after which, they went to a factory.

People laud use of technology

Several people who came to know of the man's idea to catch his wife called



it a clever use of technology.People said that it was good use of technology and that in today's day and age of such technological advancement, it is difficult to hide things and keep secrets. Well, it is true, don't you think?

# This Will Be My Huge Insult, I Will Not Be Able to Tolerate It

Stuck at the eye of the storm in Maharashtra, IAS probationer Puja Khedkar is getting into more trouble with every passing day. For the uninitiated, she was transferred from Pune to Washim district following a letter to the General Administration Department by Pune Collector Dr Suhas Diwase.The letter highlighted that she made demands for a separate cabin and staff during her posting in Pune. She allegedly used a red beacon light on the Audi car and also got 'Maharashtra Government' written on it without permission.After the transfer, her OBC and disability certificates came under scrutiny, and even the Central government constituted a single-member committee "to verify the candidature" of Khedkar.Pune: Did IAS Puja Khedkar Give More Than the Permitted UPSC Attempts by Changing Name? Read HereLater, various issues arose, including an old video of her mother allegedly threatening farmers with a gun, which went viral. Additionally, the illegal construction on the footpath in front of her house in Pune came under fire, with the Pune civic body issuing no-



tice to her parents for the same. Now, the parents of the officer have been booked for allegedly threatening farmers.Pune: Who is IAS Dr Puja Khedkar? What Did She Exactly Do? Read the Story of Brazen Misuse of Power and 'Reservation' Which Tricked UPSCWhatsApp message sent to Pune DCWith new details emerging every day, a message sent by Khedkar to district collector Dr Suhas Diwase has also come to light, along with WhatsApp chats of the officer.The message was written by Khedkar after she was asked to vacate the antechamber of the additional collector at the office.While she narrated the whole scenario which led her to taking up the space in the chamber, she also appealed to the collector, saying, "If you now ask me to vacate the chamber, I will be insulted and I will not be able to tolerate the insult. That is why I request you to let me continue sitting in the same chamber." She also noted that IAS probationers like her got their own offices at their respective places and vehicles, and thus she also feels like having the separate space to sit and vehicle. She also mentioned that the chambers of resident district collectors were vacated for probationary officers.The message sent on WhatsApp has been attached in the letter written by Diwase to GAD.

**Read the full message here:** Meanwhile, the probationary IAS officer in the eye of a storm for alleged misuse of power and manipulating disability and OBC quotas on Monday sidestepped questions related to the ongoing probe against her, saying the truth will eventually prevail, while the Pune police searched for her parents in a separate criminal case.

# Income Tax e-filing portal glitches return; ITR filing problems mount

The deadline for filing Income Tax Return (ITR) is approaching and glitches in the online Income Tax e-filing portal are rising once again.The challenge has risen to such a level that the Income Tax Bar Association Calcutta has dispatched four letters to the Central Processing Unit of the Income Tax Department in Bengaluru for quick redressal as filing tax has become a real challenge."The challenges are rising like last year. Sometimes the portal won't just respond, sometimes OTPs would not be generated. Even the nature of the problems can't be predicted," said secretary of the Income Tax Bar Association Calcutta.

**Huge number of taxpayers**

As many as 8.18 crore ITRs were filed in AY 2023-24 and therefore, glitches put a huge number of taxpayers at terrible discomfort.

**Last date to file ITR 2 weeks away**

The last date of filing ITR is July 31. Taxpayers are penalised with late fees that can be as much as Rs 5,000 and carry additional interest if one misses the deadline.The problem seems to be a tragic action replay of the troubles in 2022, when a countrywide chorus put the finance ministry in deep embarrassment and they were forced to pull up Infosys - the company responsible for the maintenance of the site - publicly.

**"Poor services" flayed**

"We are compelled to give you a third reminder due to poor services of the portal and resulting hindrances in filing Income Tax Returns for AY 2024-25. It has become a serious concern now that the income tax portal glitches are still continuing without any satisfactory resolution. For the last few days, the portal service is mostly unavailable during the office hours. The situation is ignominious for professionals who have taken the responsibility of filing their clients' IT returns," wrote the Bar Association from Kolkata in a letter sent on July 13."Due to regular crash the data and information cannot be synchronised which is causing severe hindrance in the process," the letter added.

**Infosys in the dock**

The company which upgraded the




portal and maintains it, Infosys has been at the receiving end of a torrent of criticisms for the past couple of years but is still grappling with the problems.On June 7, 2022, tagging Infosys CEO Salil Parekh, Income Tax Department authorities had written on their official social media handle "Issue relating to the search functionality of the e-filing website has come to our notice. The Income Tax Department is seized of the matter. @Infosys has been directed to look into it & @Infosys has confirmed that that they are resolving the issue on priority. @SalilParekh."No such response has been evident so far this year even as the trouble continues said income tax practitioner Manojit Banerjee.

# Israel Used Protocol That Put Civilians At Risk On October 7

The Israel Defence Forces (IDF) used the 'Hannibal directive' during the Hamas attack on October 7, Haaretz, a leading daily, has reported . This directive allows soldiers to use force to prevent kidnappings, even if it puts the lives of hostages at risk, it said.The Hannibal Directive is a controversial Israeli military policy that orders the use of maximum force to prevent the kidnapping of Israeli soldiers, even if it means risking their lives. The policy allows soldiers to open fire without constraints, targeting not only the abductors but also potential escape routes, including junctions, roads and highways, a former Israeli army soldier told Al Jazeera.The directive was last invoked in 2014 during the Gaza war, resulting in the deaths of dozens of Palestinians and accusations of war crimes. Although the Israeli army denied using the doctrine, it was reportedly revoked in 2016 and used again now.According to the Haaretz report, the protocol was used by the IDF after the October 7 attack at three army facilities, potentially endangering civilians. A message sent to Israel's Gaza division at 11:22 am ordered that "not a single vehicle can return to Gaza," implying that vehicles could be carrying kidnapped civilians or soldiers."Everyone knew by then that such vehicles could be carrying kidnapped civilians or soldiers ... Everyone knew what it meant to not let any vehicles return to Gaza," a source told the Israeli newspaper.While the extent of harm to civilians and soldiers is unknown, soldiers' testimonies and IDF officers suggest it was used widely. The report stated that the Hannibal directive "did not prevent the kidnapping of seven of them [soldiers] or the killing of 15 other spotters, as well as 38 other soldiers".On October 7, Hamas captured dozens of Israelis, including both soldiers and civilians. Many of these captives remain in the group's custody, while others were killed in subsequent Israeli airstrikes on Gaza. According to Israeli authorities, 1,139 people have died in the attacks, with 250 taken captive.Israel's onslaught in Gaza has killed 38,000 people and displaced 1.9 million -- about 90% of the city's population -- since the beginning of the war.

## Japan, Philippines ink defence pact, amid China's aggression

Manila [Philippines], : Japan and the Philippines on Monday signed a bilateral defence agreement to facilitate joint exercises for closer security cooperation, amid China's growing assertion in regional waters.Japanese Foreign Minister Kamikawa Yoko and Phillippines Defence Secretary Gilbert Teodoro Jr. signed the Reciprocal Access Agreement (RAA) treaty documents in the presence of President Ferdinand R Marcos Jr. in a ceremony at Malacann Palace according to reports from state media of the two countries-Philippines News Agency (PNA) and Kyodo.Prior to signing of the new defence deal, President Marcos met with Kamikawa and Japanese Defence Minister Minoru Kihara.Marcos termed the deal as "very important agreement" while Kamikawa said the signing of the RAA is "a great achievement" for the two countries deepening bilateral relations.The agreement, which will come into force after getting ratified by respective legislative bodies of the Philippines and Japan, is expected to ease restrictions on personnel transfers between the Japan Self-Defence Forces and the Philippine military for joint drills and disaster relief operations in each other's country.Once the agreement takes effect, Japan will be able to participate as a full member in the large-scale Balikatan military exercise conducted annually by the Philippines and the United States near the Southeast Asian nation, which the SDF have previously joined in an observer capacity, reported Kyodo.The treaty comes after Japanese Prime Minister Fumio Kishida and Marcos agreed last November to start negotiations.AS per PNA, the Phillippines has inked similar defence pacts with the United States and Australia, while another defence deal is being pursued with France.Similarly, Japan has pacts with Australia and Britain and one with the US called the Status of Forces Agreement.Earlier this year on June 17 Chinese and Philippine sailors clashed near the Second Thomas Shoal about 200 km away from Palawan island.As per Al Jazeera, during that incident, the Chinese forces injured Filipino navy personnel and damaged at least two military boats in the South China Sea. Additionally, the Filipino sailors also accused Chinese coastguards of stealing and damaging their equipment.Meanwhile, later today Kihara and Kamikawa will take part in a "two-plus-two" ministerial security dialogue with Teodoro and Philippine Foreign Secretary Enrique Manalo.In June, this year, the Chief of Staff of the Armed Forces Philippines, General Romeo Brawner ticked off China over repeated confrontations between the Philippines and China in the South China Sea and accused China for "Acting Like Pirates" as per a report in the Al Jazeera Notably, the incidents of confrontations in the South China Sea have been continuing despite an international tribunal ruling its claim to have "no legal basis" in 2016.As China has made expansionist claims over almost the entire South China Sea claiming it to be under the Nine-Dash Line. The same news report also claimed that the country has also build artificial islands and military outposts near the reef.

# Modi breaks long silence on Manipur



Prime Minister Narendra Modi told the Rajya Sabha, in his first remarks in many months on Manipur, that many steps have been taken to improve the situation in the state and efforts are still being made to restore full normalcy.He had for long evaded any mention of Manipur. The President's address to the joint session of parliament also did not mention Manipur. It was perhaps the pressure from parliament and elsewhere, including the critical comments made by RSS chief Mohan Bhagwat, that forced the prime minister to speak about the situation there. Modi expressed satisfaction over the decline of violence in the state, but the ground situation is different from the picture that he sought to present. Bimol Akoijam, MP from Inner Manipur, gave a vivid picture of that in his speech in parliament.Mere words won't do. There is much to be done in Manipur if normalcy is to be restored. Modi said schools have reopened and examinations are being conducted. But many of the schools are 'Schools on Wheels,' run by Vidya Bharati, which make the rounds of relief camps. That is not normal schooling. Over 60,000 people live in relief camps. There can be no normalcy till they return to their homes and rebuild their lives. The state is virtually divided into two regions, and the territories are guarded by armed personnel. The two main communities in the state, the Meiteis and the Kukis, do not enter each other's territory. Vigilantes are active. Arms looted from government armouries are in free circulation. As Bimol Akoijam said in parliament, there are security forces in every sq. km of the state. That too is not a sign of normalcy.Chief Minister Biren Singh has been part of the problem in Manipur. As long as he is in office, no efforts of the state government or the Centre to restore normalcy will be credible and effective. Modi blamed the Opposition for politicising Manipur. But he himself resorted to politics by blaming unnamed elements for fuelling the fire, and criticising the Congress for imposing President's rule on Manipur many times in the past. That does not answer the questions raised about his government's handling of the present situation. He has belatedly made a statement about the state. He must follow it up with sincere efforts to restore peace and normalcy. He could also make a gesture of his sincerity by visiting the state which he has avoided for over a year.

# Supreme Court convenes, medical exam hearing to begin shortly

While the Supreme Court has convened for hearings. the NEET-UG hearing has not started yet. The pleas are listed as item 31 before the apex court.Tamil Nadu Minister and DMK leader Udhayanidhi Stalin said, "You all have already decided to vote for the DMK... It is the DMK which raised its voice against the NEET exam and now the leaders of the northern states have started opposing it. It is the BJP which is against it (opposing the NEET exam) and the PMK is in alliance with them and is contesting this bypoll, so I ask you all to defeat them in this bypoll."NTA said in its statement, "The NTA is also addressing public grievances regarding the exam conducted for CUET-UG that were received up to June 30. If a grievance is found genuine, the NTA is committed to redoing the exam for these candidates at selected centres any day between July 15 and 19."CJI Chandrachud rapped an advocate appearing on behalf of students in Gujarat seeking not to cancel the NEET examination. CJI said, "Please wait until the matter is called out."The Supreme Court hearing on NEET-UG 2024 begins as the counsel convenes. A counsel mentions a petition filed by 56 students from Gujarat opposing the pleas to re-conduct the NEET-UG exam.A total of 67 students had scored a perfect 720, unprecedented in the NTA's history, with six from a Haryana centre figuring in the list, raising suspicions about irregularities in the examination. It has been alleged that grace



marks contributed to the 67 students sharing the top rank.The Supreme Court hearing on the irregularities in the NEET-UG examination is expected to begin anytime now, by a bench headed by CJI DY Chandrachud.The Medical Counselling Committee (MCC), under the Directorate General of Health Services (DGHS) has not yet notified the counselling schedule of NEET UG and PG courses for the year 2024, leading to a delay in the process.The NTA announced on Sunday that a retest will be conducted for CUET-UG candidates from July 15 to 19 if any grievance raised by them about the conduct of the exam is found correct.Ranging from the cancellation of the exam to the complete retest, the Supreme Court today will hear 38 total petitions filed against the NEET UG 2024 examination today."It is submitted that if the entire examination process is cancelled without there being any tangible factors warranting such actions it would be highly detrimental to the larger public interest involving the academic career of lakhs of students who have attempted the examination fairly without any wrongdoing or even an allegation of wrongdoing," the NTA said.The petitioners against the NEET UG 2024 examination have sought a complete retest, alleging that the widespread paper leak has hurt the sanctity of the examination. Other petitioners have sought the cancellation of the exam altogether.NTA, which is responsible for conducting NEET UG, said that the entirety of the exam was carried out fairly and with due confidentiality without any illegal practices, and the claim of "mass malpractice" during the exam is "completely unfounded, misleading, and lacks any basis".NTA, in its affidavit to the Supreme Court, said, "The cancellation of the entire examination on the basis of the aforesaid factor, would be hugely counterproductive and significantly harmful to the larger public interest, especially to the career prospects of the qualified candidates."Centre told Supreme Court in an affidavit, "It is also submitted that at the same time, in the absence of any proof of any large-scale breach of confidentiality in a pan-India examination, it would not be rational to scrap the entire examination and the results already declared."A Supreme Court bench, comprising Chief Justice D Y Chandrachud and Justices J B Pardiwala and Manoj Misra, will hear a total 38 petitions on the NEET 2024 undergraduate examination today, according to the cause list of the court.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

రాయల్ సినిమా

# నాని.. మరొక్కసారి కొడితే..



నేచురల్ స్టార్ నాని ప్రస్తుతం టైర్ 2 హీరోలలో అత్యధిక మార్కెట్ ఉన్న స్టార్ గా ఉన్నారు. ప్రతీ సినిమాతో మినిమమ్ 50 కోట్లకి పైగా తన కలెక్షన్స్ తెచ్చుకోగలుగుతున్నాడు. దసరా మూవీతో 100 కోట్ల క్లబ్ లో కూడా చేరిపోయాడు. గత ఏడాది దసరా, హాయ్ నాన్న సినిమాలు నానికి వరుస సక్సెస్ ని అందించాయి. ఈ సినిమాలతో నాని మార్కెట్ కూడా పెరిగిందని చెప్పొచ్చు. అందుకే ఆగష్టు 29న రాబోతున్న సరిపోదా శనివారం సినిమాకి కెరియర్ లోనే హైయెస్ట్ బిజినెస్ జరిగినట్లు తెలుస్తోంది.డివివి దానయ్య నిర్మించిన ఈ సినిమాకి వివేక్ ఆత్రేయ దర్శకత్వం వహించారు. దసరాకి ముందు వివేక్ ఆత్రేయ దర్శకత్వంలోనే నాని అంటే సుందరానికి సినిమా చేశారు. అయితే ఆ చిత్రం కమర్షియల్ గా వర్క్ అవుట్ కాలేదు. ఈ సారి మాత్రం కచ్చితంగా బ్లాక్ బస్టర్ సక్సెస్ ఇచ్చే కంటెంట్ తోనే వీరిద్దరూ సరిపోదా శనివారం మూవీ చేశారనే టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే మూవీ ట్రైలర్ ప్రేక్షకుల ముందుకొచ్చింది. ట్రైలర్ చూస్తుంటే ఫుల్ మాస్ అండ్ యాక్షన్ ఎలివేషన్స్ తో ఉండబోతోందని అనిపిస్తోంది.సరైన కథ పడితే నాని పెర్ఫార్మెన్స్ తో దానిని నెక్స్ట్ లెవల్ కి తీసుకొని వెళ్తాడనే అభిప్రాయం ఉంది. సరిపోదా శనివారం మూవీ కథాంశం కూడా నాని ఇమేజ్ ని పెంచే విధంగా ఉంటుందనే టాక్ వినిపిస్తోంది. ట్రైలర్ ని ప్యూర్ మాస్ ట్రీట్ గా వివేక్ ఆత్రేయ ప్రెజెంట్ చేశారు. దసరా సినిమా మాస్ యాక్షన్ మూవీ అయిన కూడా కాస్త తెలంగాణ స్లాంగ్ లో ఉంటుంది. అయితే సరిపోదా శనివారం సినిమాని పూర్తిగా ఒక ఫిక్షనల్ విలేజ్ నేపథ్యంలో వివేక్ ఆత్రేయ చెబుతున్నారు.అందుకే ఈ మూవీ అందరికి చేరువ అవుతుందని అంచనా వేస్తున్నారు. సరిపోదా శనివారం సినిమాతో నాని సక్సెస్ అందుకొని మరోసారి 100 కోట్ల క్లబ్ లో చేరితే అతని మార్కెట్ వేల్యూ అమాంతం పెరిగిపోతుందని ట్రేడ్ పండితులు చెబుతున్నారు. ఈ చిత్రంతో హ్యాట్రిక్ హిట్ ని నాని అందుకుంటాడని ఫ్యాన్స్ కూడా బలంగా నమ్ముతున్నారు. ఇప్పటికే టైర్ 2 హీరోలలో అందరికంటే టాప్ లో నాని మార్కెట్ ఉంది. సరిపోదా శనివారం కమర్షియల్ సక్సెస్ అయితే మాత్రం టైర్ 1 హీరోల జాబితాలో నాని చేరిపోవడం గ్యారెంటీ అని అంటున్నారు.నిర్మాతలు వంద కోట్ల బడ్జెట్ నాని మీద పెట్టడానికి ముందుకొస్తారని భావిస్తున్నారు. నెక్స్ట్ నాని వరుసగా మూడు సినిమాలు లైన్ అప్ లో పెట్టారు. అందులో సుజిత్ దర్శకత్వంలో చేయబోయే పాన్ ఇండియా మూవీ 100ం కోట్లకి పైగా బడ్జెట్ తో తెరకెక్కనున్నట్లు టాక్ ఉంది. అయితే అది మళ్ళీ హోల్డ్ లో పడినట్లు కూడా టాక్ వచ్చింది. ఒకవేళ సరిపోదా శనివారం తో బలమైన సక్సెస్ అందుకుంటే దానయ్య ఆ సినిమాకు తగ్గట్టుగా బడ్జెట్ పెట్టె అవకాశం ఉంది. ఇక శ్రీకాంత్ ఓదేలతో మరోసారి నాని జత కడుతున్నాడు. ఈ సినిమా బడ్జెట్ దాదాపు 150 కోట్లు అని తెలుస్తోంది.

# బాలయ్య హీరోయిన్ 'ఖేల్' కొనసాగేనా..?



తెలుగు ప్రేక్షకుల్లో కంచె సినిమాతో గుర్తింపు దక్కించుకున్న ముద్దుగుమ్మ ప్రగ్యా జైస్వాల్. అంతకు ముందు చేసిన సినిమాలు పెద్దగా ఆడకున్నా కంచె సినిమా తో మంచి విజయాన్ని సొంతం చేసుకోవడంతో పాటు, అందరి దృష్టిని ఆకర్షించింది. ఆ సినిమాలో ప్రగ్యా అందంతో పాటు నటనతో మెప్పించింది. ఆకట్టుకునే అందం ప్రగ్యా సొంతం అంటూ నిరూపితం అయ్యింది. ప్రగ్యా కి కంచె హిట్ తెచ్చి పెట్టినా కూడా ఆ తర్వాత పెద్దగా ఆఫర్లు రాలేదు. వచ్చిన కొన్ని సినిమా ఆఫర్లు మంచి ఫలితాలను సొంతం చేసుకోలేక పోయాయి. బాలకృష్ణ తో ఈమె చేసిన అఖండ మంచి విజయాన్ని సొంతం చేసుకుంది.అఖండ సూపర్ హిట్ అయినా కూడా ప్రగ్యా జోరు మాత్రం కనబర్చలేదు. హీరోయిన్ గా వచ్చిన ప్రతి ఒక్క ఆఫర్ ను సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగుతున్న ఈ అమ్మడు బాలీవుడ్ లో చేసిన 'ఖేల్ ఖేల్ మే' సినిమా నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమాలో ప్రగ్యా మెయిన్ హీరోయిన్ కాదు. తాప్సి తో పాటు వాణి కపూర్ లు ఈ సినిమాలో నటించారు. వారితో సమానమైన పాత్రను ఈ అమ్మడు షేర్ చేసుకుంటుంది అంటూ వార్తలు వచ్చాయి. ఈ సినిమా హిట్ అయితే బాలీవుడ్ లో కచ్చితంగా ముందు ముందు మంచి ఆఫర్లు వస్తాయని నమ్ముతున్నారు.విడుదలకు ముందే ఖేల్ ఖేల్ మే సినిమా కి పాజిటివ్ రెస్పాన్స్ దక్కిందని, ప్రేక్షకులు ఈ సినిమాను తప్పకుండా ఆదరిస్తారు అనే నమ్మకంతో తాప్సి తో పాటు ఇతర హీరోయిన్స్ పలు ఇంటర్వ్యూల్లో చెప్పుకొచ్చారు. ఒక మంచి కాన్సెప్ట్ తో రూపొందిన ఈ సినిమాలో ముగ్గురికి కూడా చాలా ప్రముఖ పాత్రలు ఉంటాయట. ఈ మధ్య కాలంలో హిందీ సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో ఫలితాలను అందుకోలేక పోతున్నాయి. కానీ ఈ సినిమా మాత్రం మినిమం వసూళ్లను సొంతం చేసుకుంటుంది అంటూ యూనిట్ సభ్యులు నమ్మకంతో ఉన్నారు.తెలుగు లో ఒకటి రెండు సినిమాలు ప్రస్తుతం చర్చల దశలో ఉన్నాయని త్వరలోనే ఏదో ఒక సినిమాలో ఈ అమ్మడు నటించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇక బాలయ్య తో ఈమె నటించిన అఖండ సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకున్న నేపథ్యంలో ఆయన ప్రస్తుతం చేస్తున్న 109వ సినిమాలో కూడా ఈమె ఉందనే వార్తలు వస్తున్నాయి. ఆ విషయమై చిత్ర యూనిట్ సభ్యుల నుంచి అధికారికంగా క్లారిటీ రావాల్సి ఉంది. మొత్తానికి నేడు విడుదల అయిన ఖేల్ ఖేల్ మే సినిమా ఫలితాన్ని బట్టి ప్రగ్యా బాలీవుడ్ ఖేల్ ఉంటుందని సినీ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# తంగలాన్ టైటిల్ వెనుక కథ ఏంటో తెలిసిపోయింది




చియాన్ విక్రమ్ హీరోగా పా రంజిత్ దర్శకత్వంలో తెరకెక్కి ప్రేక్షకుల ముందుకొచ్చిన పాన్ ఇండియా మూవీ తంగలాన్. పీరియాడికల్ జోనర్ లో ఫారెస్ట్ బ్యాక్ డ్రాప్ లో ఈ మూవీ కథాంశం ఉంటుందని ట్రైలర్ తోనే అర్ధమైంది. ఈ చిత్రంలో చియాన్ విక్రమ్ రెండు భిన్నమైన పాత్రలలో కనిపించారు. తాజాగా రిలీజ్ అయిన ఈ సినిమాకి పాజిటివ్ టాక్ వచ్చినట్లు తెలుస్తోంది. పా రంజిత్ తంగలాన్ సినిమాతో డిఫరెంట్ ప్రపంచంలోకి తీసుకొని వెళ్లిపోయాడని ప్రేక్షకులు అంటున్నారు.మూవీలో చియాన్ విక్రమ్ క్యారెక్టర్ కూడా చాలా భిన్నంగా ఉందనే మాట వినిపిస్తోంది. ఇదిలా ఉంటే తంగలాన్ అనే టైటిల్ ని ఈ సినిమాకి ఎందుకు పెట్టారనే ప్రశ్న మొదటి నుంచి చాలా మందికి ఉంది. అదే టైటిల్ ని అన్ని భాషలలో కూడా ఉంచారు. దానికేదో రీజన్ ఉండే ఉంటుందని చాలా మంది నమ్మారు. మూవీ చూసిన తర్వాత టైటిల్ ఎందుకు పెట్టారనేది క్లారిటీ వచ్చింది.ఈ సినిమాలో తంగలాన్ అనేది ఒక గిరిజన తెగ పేరు. ఈ తెగకి చెందిన వారు పూర్వకాలంలో ఉండేవారు. ఆ గిరిజన తెగకి చెందిన కథగా ఈ చిత్రాన్ని పా రంజిత్ తెరకెక్కించారు. తంగలాన్ తెగ ప్రజలు తమపై జరిగే అణచివేతపై ఎదురుతిరిగి పోరాటం చేస్తారు. వారికి నాయకుడిగా చియాన్ విక్రమ్ క్యారెక్టర్ ఉంటుంది. స్వేచ్ఛ కోసం వారు ఎలాంటి తిరుగుబాటు చేశారు అనేది కథలో ప్రధానంగా పా రంజిత్ చూపించారంట.ఈ కథ కోలార్ గోల్డ్ మైనింగ్స్ నేపథ్యంలో ఉంటుంది. అందుకే కేజీఎఫ్ స్టోరీకి, తంగలాన్ కి దగ్గర పోలికలు ఉంటాయా అనే ప్రశ్న కూడా వినిపించింది. తంగలాన్ కథ నిజంగా ఆ ప్రాంతంలో జరిగిన సంఘటనల ఆధారంగా చేసుకొని పా రంజిత్ రాసుకున్నది. గోల్డ్ మైనింగ్ పాయింట్ కథలో భాగంగా ఉన్నా కూడా మెయిన్ స్టోరీలైన్ మాత్రం తంగలాన్ కమ్యూనిటీ పోరాటం నేపథ్యంలోనే ఉంటుంది.చాలా రోజుల తర్వాత ఈ సినిమాతో విక్రమ్ సక్సెస్ ని అందుకునేలా ఉన్నాడనే మాట ఇప్పుడు వినిపిస్తోంది. తమిళంతో పాటు తెలుగులో కూడా ఈ సినిమా రిలీజ్ అవుతోంది. ఇలాంటి పీరియాడిక్ యాక్షన్ కథలని ఇప్పుడు ప్రేక్షకులు ఎక్కువ ఆదరిస్తున్నారు. ఈ నేపథ్యంలో తెలుగులో కూడా తంగలాన్ మూవీ ప్రేక్షకాదరణ సొంతం చేసుకునే ఛాన్స్ ఉందనే టాక్ నడుస్తోంది.

# మూవీ రివ్యూ : డబుల్ ఇస్మార్ట్




**నటీనటులు: రామ్ పోతినేని-సంజయ్ దత్-కావ్య థాపర్-బని జే-అలీ-గెటప్ శ్రీను-షాయాజీ షిండే- మకరంద్ దేశ్ పాండే-టెంపర్ వంశీ తదితరులు**

**సంగీతం: మణిశర్మ**

**ఛాయాగ్రహణం: శ్యామ్ కే నాయుడు-జియాని గియానెలి**

**నిర్మాతలు: పూరి జగన్నాథ్-ఛార్మి కౌర్**

**రచన-దర్శకత్వం: పూరి జగన్నాథ్**

**ఐదేళ్ల కిందట పూరి జగన్నాథ్-రామ్ కాంబినేషన్లో వచ్చిన 'ఇస్మార్ట్ శంకర్' పెద్ద హిట్ అయింది. దాని తర్వాత 'లైగర్'తో పెద్ద షాక్ తిన్న పూరి.. ఇప్పుడు 'ఇస్మార్ట్ శంకర్' సీక్వెల్ 'డబుల్ ఇస్మార్ట్'తో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా ఈ రోజే ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్ర విశేషాలేంటో చూద్దాం పదండి.**

**కథ:** తనకు తాను చాలా తెలివైనవాడిని అని అనుకుని తన పేరు వెనుక 'ఇస్మార్ట్' అని తగిలించుకున్న హైదరాబాద్ పాతబస్తీ కుర్రాడు శంకర్ (రామ్ పోతినేని) దొంగతనాలు చేస్తూ బతుకుతుంటాడు. తన చిన్నతనంలో తల్లిని కళ్ల ముందే చంపేసిన మాఫియా డాన్ బిగ్ బుల్ (సంజయ్ దత్)ను ఎలాగైనా చంపాలన్న లక్ష్యంతో అతనుంటాడు. ఆ సమయంలోనే తన జీవితంలోకి జన్నత్ (కావ్య థాపర్) వస్తుంది. శంకర్ ఆమె వెనుక తిరుగుతూ సాగిపోతున్న సమయంలో విదేశాల్లో ఉంటున్న బిగ్ బుల్ కు బ్రెయిన్ ట్యూమర్ కారణంగా తాను మూడు నెలల్లో చచ్చిపోతున్నట్లు తెలుస్తుంది. దీంతో ఒక వైద్యుడి సూచన మేరకు తన మెదడులోని జ్ఞాపకాలన్నింటినీ కాపీ చేసి మరో వ్యక్తిలో పెట్టి తనకు మరణం లేకుండా చేసుకోవాలని అనుకుంటాడు బిగ్ బుల్. అందుకోసం శంకర్ బుర్రనే వాడుకోవాలనుకుంటాడు. మరి ఈ ప్రయత్నం ఎంతమేర ఫలించింది.. మరోవైపు తాను చంపాలనుకున్న వ్యక్తి తాలూకు మెమొరీనే తన బుర్రలోకి రావడంతో శంకర్ ఎలా స్పందించాడు.. తన పగ ఏమైంది? ఈ ప్రశ్నలన్నింటికీ తెర మీదే సమాధానం తెలుసుకోవాలి.

**కథనం-విశ్లేషణ:**పూరి జగన్నాథ్ అంటే తెలుగులో హీరోయిజాన్ని రీడిఫైన్ చేసిన చేసిన దర్శకుడు. పూరి జగన్నాథ్ అంటే పేలిపోయే డైలాగులకు కేరాఫ్ అడ్రస్. పూరి జగన్నాథ్ అంటే.. మామూలు కథల్ని కూడా మ్యాజికల్ స్క్రీన్ ప్లేతో పరుగులు పెట్టించే మెజీషియన్. కానీ ఇదంతా గతం. మాఫియా కథల మత్తులో చిక్కుకోక ముందు వరకు సినిమా సినిమాకు వైవిధ్యం చూపిస్తూ ప్రేక్షకులను ఉర్రూతలూగించేవాడు. కానీ మాఫియా కథలను తిప్పి తిప్పి తీయడం మొదలయ్యాక ఆయన క్రియేటివిటీ అటకెక్కేసింది. సినిమా సినిమాకూ పతనం అవుతూ.. తనను పిచ్చిగా అభిమానించిన ప్రేక్షకులే దండం పెట్టే స్థాయికి చేరుకున్నాడు. పూరి మీద పూర్తిగా ఆశలు కోల్పోతున్న దశలో ఆయన్నుంచి వచ్చిన ఓ మెరుపు.. ఇస్మార్ట్ శంకర్. అదేమీ గొప్ప సినిమా కాకపోయినా.. తన మూస కథల నుంచి కొంచెం బయటికి వచ్చి మెమెరీ ట్రాన్స్ ప్లాంటేషన్ అనే కాస్త భిన్నమైన కాన్సెప్ట్ ను మాస్ స్టయిల్లో ప్రెజెంట్ చేస్తూ ప్రేక్షకులను మెప్పించగలిగాడు పూరి. అదిరిపోయే సంగీతం.. రామ్ ఎనర్జీ కూడా తోడై 'ఇస్మార్ట్ శంకర్' ఊహించని విజయాన్నందుకుంది. ఐతే దానికి కొనసాగింపుగా వచ్చిన 'డబుల్ ఇస్మార్ట్'లో మాత్రం ఆ స్థాయి మెరుపులు కనిపించలేదు. ఆల్రెడీ చూసేసిన కాన్సెప్ట్.. సాధారణంగా సాగిపోయే కథనం.. సోసోగా అనిపించే డ్రామా.. యావరేజ్ మ్యూజిక్.. ఇవన్నీ కలగలిసి 'డబుల్ ఇస్మార్ట్'ను ఓ మోస్తరు సినిమాగా మార్చాయి. 'ఇస్మార్ట్ శంకర్'ను ప్రత్యేకంగా మార్చింది అందులో మాస్ ను ఉర్రూతలూగిస్తూ సాగిన పాటలు.. బ్యాగ్రౌండ్ మ్యూజిక్.. ప్రేక్షకులకు కొత్తదనం పంచిన 'చిప్' కాన్సెప్ట్.. రామ్ ఎనర్జిటిక్ పెర్ఫామెన్స్. ఐతే 'డబుల్ ఇస్మార్ట్'లో ఈ ఆకర్షణలన్నీ డబులవుతాయని అనుకుంటే.. సగం అయ్యాయి. పాటలు ఏదో అలా నడిచిపోయాయే తప్ప అనుకున్నంత ఊపు తీసుకురాలేకపోయాయి. ఇందులోనూ చిప్ కాన్సెప్ట్ కంటిన్యూ చేశారు కానీ.. పార్ట్-1లో ఉన్నంత ఇంపాక్ట్ లేకపోయింది. రామ్ ఎనర్జీ ఏమీ తగ్గలేదు కానీ.. తన పాత్ర ఆశించిన స్థాయిలో పండలేదు. 'డబుల్ ఇస్మార్ట్'లోనూ మాస్ ను మెప్పించే మూమెంట్స్ కొన్ని ఉన్నాయి. కథలోనూ కొంత ఆసక్తి లేకపోలేదు. కాకపోతే హై ఇచ్చే మూమెంట్స్ తగ్గిపోయి.. కథలో థ్రిల్ కొరవడి ప్రేక్షకులకు ఆశించిన కిక్కు దొరకదు. హీరో ఎవరినైతే చంపాలని చూస్తున్నాడో.. అదే వ్యక్తి మెమరీ తన మెమరీని రీప్లేస్ చేయడం.. విలన్ కు అనుకూలంగా హీరో పని చేయాల్సిన పరిస్థితి రావడం అన్నది మంచి కాన్ఫ్లిక్ట్ పాయింట్. ఐతే దీని చుట్టూ పూరి డ్రామాను సరిగా పండించలేకపోయాడు. థ్రిల్లింగ్ అండ్ ఎంటర్టైనింగ్ మూమెంట్స్ కు స్కోప్ ఇచ్చే పాయింట్ ఎంచుకుని కూడా దాన్ని అనుకున్నంతగా వర్కవుట్ చేయలేకపోయాడు.

పూరి జగన్నాథ్ సినిమా అనగానే చుట్టూ పెద్ద గ్యాంగునేసుకుని ప్రపంచాన్ని గడగడలాడించే మాఫియా డాన్.. అతడి కోసం వెతికే పోలీసులు.. ఈ సెటప్ చాలా కామన్. ఈ తరహా విలన్ పాత్రతో సంజయ్ దత్ ఎంట్రీ ఇవ్వడంతోనే పూరి మరోసారి అలవాటైన 'మాఫియా' మసాలానే మళ్లీ వడ్డించబోతున్నాడని అర్థమైపోతుంది. సంజయ్ దత్ చేస్తున్నాడు కాబట్టి అతనైనా ఈ పాత్రకు ఏమైనా ప్రత్యేకత చేకూరుస్తాడేమో అని ఆశిస్తాం. కానీ విషయం లేని పాత్రను ఏదో మొక్కుబడిగా చేసుకుపోయాడే తప్ప దాన్ని స్పెషల్ గా మార్చలేకపోయాడు సంజు. విలన్ని అతి భయంకరుడిగా పరిచయం చేసి.. ఆ తర్వాత దాన్ని జోకర్ లాగా మార్చేయడం చాలా తెలుగు సినిమాల్లో కనిపించే లక్షణం. ఇందులోనూ అదే చేశాడు పూరి. సంజు పాత్రను పరిచయం చేసిన తీరుకు.. ఆ తర్వాత అది సాగే వైనానికి పొంతన లేదు. ప్రపంచాన్ని గడగడలాడిస్తాడని ఇంట్రో ఇచ్చి.. ఒక మామూలు పాతబస్తీ కుర్రాడు వేసిన ట్రాప్ లో అతను చిక్కుకున్నట్లు చూపించడం కామెడీగా అనిపిస్తుంది. విలన్ పాత్రను ముందే తేల్చేయడంతో 'డబుల్ ఇస్మార్ట్' మీద సగం ఆసక్తి చచ్చిపోతుంది.

ప్రథమార్ధంలో 'డబుల్ ఇస్మార్ట్' ఎగుడు దిగుడుగా సాగుతుంది. రామ్ తన ఎనర్జీతో కొన్ని సీన్లను నిలబెట్టాడు. రొమాంటిక్ ట్రాక్ మాత్రం మరీ రొటీన్ అనిపిస్తుంది. హీరోయిన్ని వెంటాడి వేధించి ప్రేమలో పడేసే ట్రాక్ లను పూరి ఎప్పుడు విడిచిపెడతాడో మరి. 20 ఏళ్ల ముందు 'ఇడియట్'లో చూసిందే ఇప్పుడు 'డబుల్ ఇస్మార్ట్'లో కూడా చూస్తాం. హీరోయిన్ పాత్ర చాలా గందరగోళంగా తయారైంది. కానీ కావ్య గ్లామర్ మాత్రం యువ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ప్రథమార్ధంతో పోలిస్తే రెండో సగంలో 'డబుల్ ఇస్మార్ట్' మెరుగ్గా అనిపిస్తుంది. కథలో కొన్ని మలుపులు.. మాస్ మూమెంట్స్ తో పూరి ఎంగేజ్ చేయగలిగాడు. క్లైమాక్స్ మాస్ ను మెప్పిస్తుంది. ఇక కథతో సంబంధం లేకుండా సాగే ఆలీ కామెడీ ఏమాత్రం వర్కవుట్ కాలేదు. ఈ మధ్య కాలంలో ఇంత జుగుప్సాకరమైన కామెడీ తెలుగు సినిమాలో రాలేదంటే అర్థం చేసుకోవచ్చు. ఒకప్పటి పూరి సినిమాల్లో ఆలీ కామెడీ ట్రాక్స్ గుర్తు చేసుకుంటే.. ఇది పేలవంగా అనిపిస్తుంది. మొత్తంగా చూస్తే.. 'ఇస్మార్ట్ శంకర్'కు సీక్వెల్ అంటే ప్రేక్షకులు ఊహించుకునే స్థాయిలో 'డబుల్ ఇస్మార్ట్' లేదు. కాకపోతే కొన్ని మాస్ మూమెంట్స్ వల్ల ఆ వర్గం ప్రేక్షకులకు పర్వాలేదనిపించవచ్చు.

**నటీనటులు:**రామ్ 'ఇస్మార్ట్ శంకర్' తాలూకు ఎనర్జీని ఇందులోనూ కొనసాగించాడు. మాస్ ప్రేక్షకులను అలరించేలా కనిపించాడు. 'ఇస్మార్ట్ శంకర్'లో అతణ్ని మెచ్చిన వాళ్లకు ఇందులోనూ అతను నచ్చుతాడు. పాత్రలో వేరియేషన్లు చూపించాల్సిన చోట అతను తన ప్రత్యేకతను చాటుకున్నాడు. పాత్రకు అనుగుణంగా సంజయ్ దత్ ను బాగానే ఇమిటేట్ చేశాడు. హీరోయిన్ కావ్య థాపర్ సినిమా అంతటా గ్లామర్ ఒలకబోస్తూనే సాగింది. ఆమెను కథానాయికలా కాకుండా ఒక వ్యాంప్ తరహాలో చూపించాడు పూరి జగన్నాథ్. కనిపించిన ప్రతి సన్నివేశంలోనూ క్లీవేజ్ షో చేసింది కావ్య. కొంచెం భారీ అవతారం కావడం వల్ల రామ్ పక్కన ఆమె ఆమె సూట్ కాలేదు. సంజయ్ దత్ చూడ్డానికి బాగున్నాడు కానీ.. తన పాత్రలో కానీ.. నటనలో కానీ ఏ విశేషం కనిపించదు. చాలా మొక్కుబడిగా తన పాత్రను చేసినట్లు అనిపిస్తుంది. ఆ స్థాయి నటుడి వల్ల సినిమాకు చేకూరాల్సిన ప్రయోజనం ఏమీ దక్కలేదు. ఆలీ చేసిన అడవి మనిషి పాత్ర జుగుప్సాకరంగా సాగింది. ప్రతి సన్నివేశంలోనూ ఆలీతో అసభ్యకరమైన సంజ్ఞలు చేయిస్తూ దాన్నే కామెడీ అనుకుని నవ్వుకోమన్నాడు పూరి. షాయాజీ షిండే ఓవరాక్షన్ భరించడం చాలా కష్టం. ప్రగతి కూడా అంతే. హీరో తల్లి పాత్రలో ఝాన్సీ మాత్రం కనిపించిన కాసేపు ఆకట్టుకుంది. గెటప్ శీను కూడా ఓకే.

**సాంకేతిక వర్గం:** 'ఇస్మార్ట్ శంకర్'కు తన సంగీతంతో హీరోగా మారాడు మణిశర్మ. ఆ పాటలు యువతను.. మాస్ ప్రేక్షకులను ఒక ఊపు ఊపేశాయి. కానీ 'డబుల్ ఇస్మార్ట్'లో మణిశర్మ ఆ స్థాయిలో ఇంపాక్ట్ చూపించలేకపోయాడు. పాటలు బాలేవు అనలేం కానీ.. 'ఇస్మార్ట్ శంకర్' రేంజిలో మాత్రం లేవు. ఏదో అలా టైంపాస్ చేయించి వెళ్లిపోతాయి. నేపథ్య సంగీతం బాగానే సాగింది. శ్యామ్ కె.నాయుడు-జియాని గియానెలి కలిసి అందించిన ఛాయాగ్రహణం బాగానే సాగింది. నిర్మాణ విలువలకు ఢోకా లేదు. ఈ చిత్రాన్ని స్వయంగా నిర్మించిన రైటర్ కమ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్.. తన నుంచి అభిమానులు ఆశించే ఫైర్ చూపించలేకపోయాడు. ఐతే 'లైగర్' తరహాలో ప్రేక్షకుల హింస అయితే పెట్టలేదు. అదే సమయంలో పూర్తిగా ఫామ్ కూడా అందుకోలేదు. కొన్ని మాస్ మూమెంట్స్.. డైలాగ్స్ వరకు పూరి ఓకే అనిపించాడంతే.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA - 522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH, EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , emil srikanth9550389070@gmail.com